జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 60 | హైదరాబాద్, డిసెంబరు 21 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## ఆధార్‌తో ఓటర్ కార్డు లింక్..

### విపక్షాల నిరసనల మధ్య ఆమోదం తెలిపిన లోక్‌సభ




ఢిల్లీ: విపక్షాల తీవ్ర నిరసనల మధ్య లోక్‌సభ ఎన్నికల చట్టాల సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. గత వారమే కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన 'ఎన్నికల చట్టాల (సవరణ) బిల్లు-2021'ను కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరన్ రిజిజు సోమవారం నాడు లోక్ సభలో ప్రవేశపెట్టారు. బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనలకు దిగడంతో సభ పలుమార్లు వాయిదా పడింది. చివరికి మధ్యాహ్నం తర్వాత గందరగోళం మధ్యనే బిల్లు పాస్ అయినట్లు ప్రకటన వెలువడింది. బోగస్ ఓటింగ్‌ను నిరోధించడానికే ఈ బిల్లును తీసుకొచ్చినట్టు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజీజ్ మరోసారి స్పష్టం చేశారు. ఓటరు కార్డును ఆధార్‌నెంబర్‌కు అనుసంధానం చేసే విధంగా ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లు రాజ్యసభ ఆమోదం కోసం వెళ్తుంది. ఈ బిల్లు ద్వారా కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారి నుంచి గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్‌ను కోరనుంది ఎన్నికల కమిషన్?. దీంతో పాటు ఇప్పటికే ఓటు హక్కు ఉన్న వారి నుంచి కూడా ఆధార్? సేకరించేందుకు వీలుంటుంది. ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానంతోపాటు ఇకపై ప్రతి ఏటా నాలుగు సార్లు ఓటరు నమోదు, మహిళా సర్వీస్ అధికారిణిల భర్తలకూ (మిగతా 2లో..)

### రైతు బాగుపడాలంటే..

## బీజేపీ గద్దె దిగాల్సిందే

### మంత్రి హరీశ్‌రావు




బీజేపీ చేసిందేంటి ? రైతుల కోసం సీఎం చేయాల్సింది చేశారన్నారు.

**వంట కొనుగోలుపై చేతులెత్తేసిన కేంద్రం..**

సిద్దిపేట : రైతు బాగుపడాలంటే బీజేపీ గద్దే దిగాల్సిందేనని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మోదీ ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని కేంద్రం తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ పిలుపు మేరకు.. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. వడ్లు కొనకుండా బీజేపీ రాజకీయ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన బీజేపీ నేతలను నిలదీయాలి. వడ్లు కొం టరా..కొనరా అని ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలం గాణకు వంట కొనాల్సిన కేంద్రం చేతులెత్తేస్తోందని బీజేపీపై మండిపడ్డారు. పంటలు పండిన చోట ధాన్యాన్ని కొని, పండని చోట, ప్రకృతి విలయాలు ఏర్పడిన చోట ప్రజలకు అవసరమైన ధాన్యాన్ని అందుబాటులో ఉంచడం కేంద్ర ప్రభుత్వ విధి. పంటలు పండించడం రాష్ట్రం బాధ్యత, దాన్ని కొనే బాధ్యత కేంద్రానిదని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో కరెంట్ కష్టాలు తొలిగిపోయాయి అన్నారు. టీఆర్ఎస్ గవర్నమెంట్ వచ్చాక ఇప్పటికే 50 వేల కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా నగదుగా ఇచ్చాం. పెట్టుబడి సాయంగా ఇచ్చాం. (మిగతా 2లో..)

## కేసీఆర్ వనపర్తి పర్యటన వాయిదా



హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వనపర్తి జిల్లా పర్యటన వాయిదా పడింది. ఈ విషయాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వవైఖరి నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సారథ్యంలో ఆరుగురు మంత్రులు, ఎంపీల బృందం ధాన్యం కొనుగోలు విషయమై కేంద్రమంత్రులను కలిసేందుకు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 23న సీఎం కేసీఆర్ వనపర్తి జిల్లా పర్యటన వాయిదా పడింది. త్వరలోనే పర్యటన వివరాలను ప్రకటిస్తామని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

### బ్యాంకు డిఫాల్టర్ల ఆస్తులు అమ్మి

## 13,109 కోట్లు రికవరీ: మంత్రి నిర్మల




న్యూఢిల్లీ: బ్యాంకుల వద్ద రుణం తీసుకుని ఎగవేసిన డిఫాల్టర్ల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూల్ చేసినట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. నీరవ్ మోదీ, విజయ్ మాల్యా లాంటి డిఫాల్టర్లకు చెందిన ఆస్తులను అమ్మి సుమారు 13,109 కోట్లు వసూల్ చేసినట్లు మంత్రి వెల్లడించారు. మనీల్యాండ్ చట్టం ద్వారా కేంద్ర దర్యాప్తు సంస్థలు డిఫాల్టర్లకు చెందిన ఆస్తులను సీజ్ చేసినట్లు ఆమె చెప్పారు. విజయ్ మాల్యా దివాళా తీసినట్లు ఇటీవల బ్రిటీష్ కోర్టు తెలిపింది. అయితే కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆస్తులను అమ్మి .. భారతీయ బ్యాంకులకు బాకీపడ్డ రుణాలను చెల్లించాలని ఆ కోర్టు తన తీర్పులో ఆదేశించింది. 65 ఏళ్ల మాల్యా ప్రస్తుతం బ్రిటన్‌లో బెయిల్‌పై ఉంటున్నారు. ఎస్బీఐ బ్యాంకులకు మాల్యా సుమారు 9 వేల కోట్ల రుణాన్ని ఎగవేశారు. ఇక పీఎన్బీ బ్యాంకుల వద్ద నీరవ్ మోదీ సుమారు 13 వేల కోట్ల రుణం తీసుకుని ఎగవేశారు. గడిచిన ఏడేళ్లలో మిగిలి ఉన్న రుణాల నుంచి 5.49 లక్షల కోట్లు రికవరీ చేసినట్లు మంత్రి సీతారామన్ తెలిపారు. ఒక్క రెండు రాష్ట్రాలు మాత్రమే నెగటివ్ క్యాష్ బ్యాలెన్స్‌లో ఉన్నట్లు ఆమె చెప్పారు.



### మొదట కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేయాలి: ఈటల

హుజురాబాద్: సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ సర్కారుపై మాజీమంత్రి, బీజేపీ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కొల్లపూర్‌లో ఈటల పర్యటించారు. (మిగతా 2లో..)



### ఢిల్లీ నుంచి కాల్..

**బయల్దేరి వెళ్లిన విజయశాంతి**

హైదరాబాద్: బీజేపీ నాయకురాలు విజయశాంతికి ఢిల్లీ నుంచి కాల్ వచ్చింది. దీంతో ఆమె ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. మంగళవారం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో జరిగే కీలక నేతల సమావేశంలో విజయ శాంతి పాల్గొనున్నారు. ఇప్పటికే పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలు ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. చాలా రోజుల తర్వాత బీజే టపీ అధిష్టానంతో విజయ శాంతి భేటీ అవుతున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై హెూంమంత్రికి పూర్తి వివరాలు అందించే అవకాశం ఉందని సమాచారం.

## ప్రధాని మోడీకి ఫోన్ కాల్ చేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్..



రష్యా: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో టెలిఫోనిక్ సంభాషణ నిర్వహించారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని పరిస్థితులతో సహా అంతర్జాతీయ స్థిరత్వం, భద్రత సమస్యలపై అభిప్రాయాలను పంచుకున్నట్లు సమాచారం. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో భాగంగా ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశంలో పర్యటించారు. ఈనెల 6న ఢిల్లీకి వచ్చిన ఆయన ప్రధాని నరేంద్ర మోడీతో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ చర్చల్లో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడేలా ఇరు నేతలు చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సోమవారం రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. ఇటీవల భారత్ కు వచ్చిన రష్యా ప్రతినిధి బృందానికి ఢిల్లీలో అందించిన ఆతిథ్యానికి ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపినట్లు సమాచారం. అలాగే ప్రధాని మోడీతో 21వ భారత్ రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం పుతిన్ డిసెంబర్ 6న న్యూఢిల్లీకి వర్కింగ్ విజిట్ చేశారు. హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ. భారత్ బలమైన శక్తి అని, కాలపరీక్షకు ఎదురొడ్డి నిలిచిన తమ మిత్రదేశమని కొనియాడారు. ఉభయ దేశాల మధ్య బంధాలు మరింత బలపడుతున్నాయని, భవిష్యత్తులోనూ వీటిని కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రష్యా భారత్‌ల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంతో సంబంధాలను మరింత బహుముఖంగా అభివృద్ధి చేసుకోవాలని ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నారు. భారత్ పర్యటనలో పుతిన్ బృందాలను కుదుర్చుకుంది. ఉభయ దేశాలు నాలుగు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఉత్తరప్రదేశ్ అమేథీలోని ఇండో రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారంలో 6,01,427 ఏకే 203 రైఫిళ్లను సంయుక్తంగా ఉత్పత్తి చేయాలని నిర్ణయించాయి. అలాగే, సీమాంతర ఉగ్రవాదంపై పోరాడాలని, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని రెండు దేశాలు నిర్ణయించాయి. ఇంధన రంగంలో వ్యూహాత్మక సహకారంపైనా చర్చించారు. రెండు దేశాల మధ్య మొత్తం 28 ఒప్పందాలు కుదిరినట్లు సమాచారం.

## మీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి: జయాబచ్చన్



న్యూఢిల్లీ: పనామా పేపర్స్ లీక్ కేసులో బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ ఈడీ విచారణకు హాజరైన అంశాన్ని కొందరు సభ్యులు ప్రస్తావించడంపై ఆమె అత్త సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జయాబచ్చన్ రాజ్యసభలో మండిపడ్డారు. తమ కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించి తమ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు రోజులు దగ్గరపడ్డాయని ఆమె హెచ్చరించారు. తమ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలని జయాబచ్చన్ డిమాండ్ చేశారు. మరోవైపు ఐశ్వర్యారాయ్‌ను ఈడీ అధికారులు గంటల తరబడి ప్రశ్నించారు.



# యాసంగిలో వరి సాగు చేయరాదు: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 20 డిసెంబర్ ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సిఐ ద్వారా వరి ధాన్యం కొనడంలేదని స్పష్టంగా చెప్పినందున, ఈ యాసంగితో పాటు ఇకముందు కూడా రైతులు వరికి బదులు ఇతర అరుతడి పంటలు సాగు చేసుకొనే విధంగా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్క రైతుకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నిఖిల ఆదేశించారు. సోమవారం స్థానిక డిపిఆర్ సి భవనంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే యాసంగి నుండి వరి కొనుగోలు కేంద్రాలు ఉండవని, ఇకనుండి ఏ ఒక్కరైతు కూడా వరి పండించి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులదేనని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి క్లస్టర్ లోని ఒక్కొక్క రైతును కలసి వరికి బదులు ఇతర పంటలు సాగు చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ యాసంగికే కాకుండా ఇక నుండి వరి అస్సలు పండించవద్దని , ఇతర పంటలు వేసుకొని లాభాలు అర్జించే విధానాలను రైతులకు తెలియపర్చాలన్నారు. అవసరమైన ఇతర పంటల విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈసారి జిల్లాలో ఒక్క ఎకరం కూడా వరి పండించి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ప్రతి క్లస్టర్ లో వ్యవసాయ అధికారులు ఉదయం 9:00 గంటలకు అందుబాటులో ఉండి రాబోయే 15 రోజులు బాగా పని చేసి పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రస్తుత వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి జనవరి 15 వరకు వరి ధాన్య సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సేకరించిన వరి ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాకు వెంటనే జమ అయ్యేటట్లు చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇక నుండి క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వడ్లు కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు సరైన సమాధానం ఇవ్వాలి



బోనకల్, డిసెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో ఖమ్మం బస్టాండ్ సెంటర్ నందు టీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ, రైతు సంఘం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలసి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేకపోతే రైతులు అందరూ కలసి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించడం జరుగుతుందని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు, కేంద్ర మంత్రులు కేంద్రంలో ఒక మాట, రాష్ట్రంలో ఒక మాట చెపుతూ రాష్ట్ర రైతాంగాన్ని గందరగోళ పరిస్థితుల్లోకి నెడుతున్నారని పేర్కొన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర మంత్రులను కలసి యాసంగి లో పండే వడ్లు కొనుగోలు విషయంలో తేల్చి చెప్పాలని, సరైన సమాధానం ఇవ్వకుండా మాటలు దాటేస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రైతాంగానికి పెద్దపీట వేసి వారికి వ్యవసాయ రంగంలో అన్ని రకాలుగా అండగా ఉంటుంటటే రైతులను తెరాస సర్కారు కి దూరం చెయ్యాలి అనే అక్కసుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పట్ల, రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అది సరైన విధానం కాదని తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి మార్చుకొని రాష్ట్రంలో యాసంగి లో పండే వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మందలపు తిరుమల రావు , టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శి చేబ్రోలు మల్లికార్జున రావు, మోదుగు నాగేశ్వరరావు ,రైతుబంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్ ,రైతు సంఘం అధ్యక్షుడు కాకాని శ్రీనివాసరావు, పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ పెంట్ షా, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు తమ్మారపు బ్రహ్మయ్య, కార్మిక సంఘం అధ్యక్షుడు బంధం నాగేశ్వరావు, ఎస్సి సెల్ అధ్యక్షులు యం గల కనకయ్య, ఎస్ టి సెల్ అధ్యక్షులు మూడవత్ సైదా, మాజీ అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేంద్ర, బోనకల్ సర్పంచ్ సైదా నాయక్ ,జానకి పురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లి సర్పంచ్ జెర్రిపోతుల రవి, మండల కమిటీ సభ్యులు వెనిగళ్ళ మురళి, తన్నీరు పుల్లారావు ,చావ హనుమంతరావు ,ఇటుకల శ్రీనివాసరావు, సాధినేని శ్రీనివాస్ రావు, దార గాని నారాయణ, షేక్ హుస్సేన్, సురేష్ ,బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు ,నారాయణపురం అధ్యక్షుడు సూర్యదేవర సుధాకర్ ,చిన్న బీరెల్లి అధ్యక్షుడు రామకృష్ణ ,లక్ష్మీపురం అధ్యక్షుడు బెజవాడ మల్లికార్జున రావు,డి కృష్ణ, బాబు రైతులు, , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ చట్టాన్ని అమలు చేయాలి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజాపాలన) : భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు భోగే ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని,. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న 1000 కోట్లను తక్షణమే బోర్డుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5 వేలు పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన వారికి 10 లక్షలు, సహజ మరణానికి 5లక్షలు, చదువులకు స్కాలర్షిప్ ఇవ్వాలని, అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి, జిల్లా ఉపాధ్యక్షులు గట్టయ్య, సత్తయ్య, కార్మికులు సుధాకర్, పోచయ్య, తదితరులు ఉన్నారు.

## ఇంగ్లీష్ బోధనా మెళకువలు పెంచుకోవాలి: డీఐఈఓ



కాగజ్ నగర్ డిసెంబర్20 ప్రజా పాలన ప్రతినిధి: కుమ్రంభీం జిల్లాలో ఇంగ్లీష్ బోధించే అధ్యాపకులు బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. సోమవారం నాడు మధ్యాహ్నం 3 గం.లకు జిల్లాలోని 42 ఇంటర్ కళాశాలల ఆంగ్ల అధ్యాపకులకు "జూమ్-సమావేశాన్ని నిర్వహించారు". ఇంటర్ పరీక్షల్లో అత్యధిక శాతం విద్యార్థులు ఆంగ్లం సబ్జెక్టులో ఫెయిల్ అవుతున్నారని, అధ్యాపకులు బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని సూచించారు. విషయ నిపుణులు, పాఠ్యపుస్తక రచయిత అమరేందర్ మాట్లాడుతూ పాఠ్యాంశాల కన్నా గ్రామర్, రీడింగ్ అండ్ రైటింగ్ స్కిల్స్, ఎగ్జామినేషన్ ప్యాటర్న్ తదిత అంశాలపై చర్చించారు. ఆంగ్లం అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. భవిష్యత్తులో సరళమైన బోధనా రీతుల గూర్చి చర్చించనున్నట్లు వివరించారు.

## రాష్ట్ర పార్టీ పిలుపు మేరకుబి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తెరాసా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు క్యాంప్ ఆఫీస్ నుంచి బయలుదేరి ర్యాలీగా ఇబ్రహీంపట్నం పాత బస్టాండ్ వద్ద నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులు నిరసన తెలుపుతూ అంబేద్కర్ చౌరస్తా రహదారిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వరి ధాన్యం కొనుగోలుపై వివక్ష చూపుతోందని మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ కేంద్రం అవలంబిస్తున్న విధానాన్ని ఎండగట్టడం కోసం రోడ్డుపైకి రైతులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను వీధులలో తిప్పుతూ డప్పులు కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. తదనంతరం దిష్టిబొమ్మను ను అంబేద్కర్ చౌరస్తా వద్ద దహనం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, రైతు నాయకులు మొద్దు అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు ఎంపీపి కృపేష్ చైర్మన్ కప్పరి శ్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, సంస్కృత విభాగం బోడ చంద్రప్రకాష్, మంకల దాసు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చిలక బుగ్గ రాములు, మున్సిపల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బల్ల జగదీష్, నల్లపూసలు శ్రీనివాస్ రెడ్డి, గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు విద్యార్థి విభాగం నీట్టు జగదీష్, కర్నే అరవింద్, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానిక పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



కాగజ్ నగర్ డిసెంబర్20 ప్రజా పాలన ప్రతినిధి : వరిరైతుల పై కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రఘునాథ్ కు వినతి పత్రం అందచేశారు ఈ సందర్బంగా తెరాస పార్టీ మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న యాసంగి వరి పంటపై కేంద్రం ఆంక్షలు పెట్టడం సరికాదని ఖరీఫ్ తో పాటు యాసంగిలో ఎంత ధాన్యం కొంటారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్లు దుర్గం రాజన్న, జాజిమొగ్గ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు సాజిద్ యూత్ అధ్యక్షుడు శశికుమార్ నాయకులు సముద్రాల రాజన్న, చౌదరి బందన్నా,పుజారీ వెంకన్న,మారయ్య వెంకటాచలం,అశోక్, ఎస్ కే బాబు, సత్యనారాయణ, మల్లయ్య, సుధాకర్, మహేష్, రాకేష్, రాజన్న, గంగారాం,కైరత్, తులసిరామ్, మల్లేష్, సదాశివ్, ఉమేష్, సిరిపురం రాజేష్, ఖలీల్ బేగ్, మణిందర్,ఉస్మాన్, రామన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం వరిదాన్యం కొనుగోలు చేయాలి: జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి



వికారాబాద్ బ్యూరో 20 డిసెంబర్ ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని జడ్పి ఛైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం వరిదాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం కోట్ పల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సునీతారెడ్డి కేంద్ర ప్రభుత్వ తీరును నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో వ్యవసాయం పండుగల మారిందని అన్నారు. అయితే రాష్ట్రంలో పండిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి చేయకుండా రైతులను మోసం చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ సూచనలతో రైతులు లాభసాటి గా ఉండే ధాన్యాన్ని పండించాలని ఈ సంధర్భంగా రైతులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో రైతులు ఆందోళనలు చేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర రైతులు, రైతుసంఘాలు రైతుల పట్ల బీజేపీ ప్రభుత్వం ఆడుతున్న నాటకాన్ని గుర్తించాలని కోరారు. గ్రామం గ్రామాన రైతులకు బీజేపీ చేస్తున్న మోసాన్ని వివరించి చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## మొదట కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేయాలి: ఈటల

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మలు దగ్ధం చేయటం.. చావు డప్పులు కొట్టడం దుర్మార్గమన్నారు. చాపు డప్పు కొట్టాల్సి వస్తే మెదట ప్రగతి భవన్ ముందు కొట్టి.. కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేయాలన్నారు. శాంతి భద్రతలు.. ఆస్తులు.. ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన ముఖ్యమంత్రే బీజేపీ నేతల మీద దాడులు చేయమనడం దారుణమని చెప్పారు. దళితుడుని ముఖ్యమంత్రి చేయకుంటే తల నరుకుంటానని ద్రోహం చేసినందుకు ప్రగతి భవన్ ముందు చావు డప్పు కొట్టాలన్నారు. మూడు ఎకరాలు భూమి.. నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు కేసీఆర్ దిష్టిబొమ్మ తగులబెట్టాలన్నారు. 57ఏళ్లకే పెన్షన్ ఇస్తానని మాట తప్పినందుకు కేసీఆర్‌కి చావు డప్పు కొట్టాలని చెప్పారు. హుజురాబాద్ దెబ్బకు ఫాంహౌస్ నుంచి బయటకొచ్చిన కేసీఆర్.. మారువేషంలో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. టీచర్ల ట్రాన్స్‌ఫర్‌లల్లో అన్యాయం జరుగుతుంటే ఎందుకు పరిష్కరించరు?అని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.

## ఆధార్‌తో ఓటర్ కార్డు లింక్..

(మొదటి పేజీ తరువాయి)

పోస్టల్ బ్యాలెట్ సదుపాయం, ఎన్నికల కమిషన్ పరిధిని విస్తృతం చేసే కీలక అంశాలను ఈ బిల్లులో పొందుపర్చారు. కాగా, మిగతా మూడు అంశాలపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాకున్నా, ఓటరు జాబితాకు ఆధార్ అనుసంధానాన్ని మాత్రం ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించాయి.వ్యక్తిగత గోప్యతను దృష్టిలో ఉంచుకుని.. ఆధార్-ఓటర్ ఐడీ లింక్ తప్పనిసరి ప్రాతిపదికన కాకుండా.. ఐచ్ఛికంగానే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉంటే తొలగించేలా చర్యలు చేపట్టింది.ఆధార్‌కార్డు కేవలం అడ్రస్ ప్రూఫ్ మాత్రమే అని , ఓటర్ కార్డుతో ఆధార్ నెంబర్ లింక్ చేస్తే దేశ పౌరసత్వం లేని వాళ్లు కూడా ఓటర్లుగా రిజిస్టర్ చేసుకునే ప్రమాదముందని బిల్లుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. ఓటర్ల జాబితాకు ఆధార్‌ను అనుసంధానం చేయడానికి ఆధార్ చట్టం అనుమతించదని, చట్ట విరుద్ధమైన ఎన్నికల చట్టాల (సవరణ) బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలని మరో కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారి డిమాండ్ చేశారు. ఈ బిల్లును స్టాండింగ్ కమిటీ పరిశీలనకు పంపాలని లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి డిమాండ్ చేశారు. ఓటర్ ఐడీ ఆధార్ నెంబర్ లింక్‌తో వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలుగుతుందని , సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా బిల్లును తీసుకొచ్చారని విమర్శించారు మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ. దళితులు , మైనారిటీలను టార్గెట్ చేసి ఆ వర్గాల ఓట్లను తీసేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నకిలీ ఓట్లను తొలగించేందుకు , ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు మాత్రమే ఈ చట్టాన్ని తీసుకొస్తున్నట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజీజ్ స్పష్టం చేశారు. బిల్లుకు సహకరించాల్సిన విపక్షాల అడ్డుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న నిబంధన అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## బీజేపీ గద్దె దిగాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

అప్పుగా కాదన్నారు. రైతుల కోసం ఎంతో చేస్తుంటే రైతు ఆగం కావాలే అని బీజేపీ కోరుకుంటోంది. ఆ కోపం టీఆర్ఎస్ మీదవస్తే రాజకీయంగా లబ్ధి పొందుదామని కుట్ర పన్నుతున్నరని వారి కురుచ బుద్ధిని ఎండగట్టారు.

**కేంద్రం కొనదు కాక కొనదు..**

సీడ్ కంపెనీలు ఇస్తే వడ్లు వేసుకోండి, తినడానికి వేసుకోండి, మిల్లర్లుకు అవసరమైతే వడ్లు వేసుకోమని సీఎం చెప్పిండ్రు. ఎందుకంటే కేంద్రం కొనదు కనుక. అందుకే సీఎం కేసీఆర్ రైతు నష్టపోవద్దని ప్రత్నామ్నాయ పంటలు వేయండని కోరారు. కొనుగోలు కేంద్రాలు ఉండవని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ఏదో మాట్లాడతరు. కిషన్ రెడ్డి రైతు మీద ప్రేమ ఉంటే మీ ప్రధానిని ఒప్పించి యాసంగిలో వడ్లు కొంటవా కొనవా..అది చెప్పు ముందు అని నిలదీశారు. కొనిపించి మాట్లాడుతప్ప నీ సొల్లు పురాణం ఎవరూ వినరన్నారు. తెలంగాణలో పండేదే బాయిల్డ్ రైస్. ఎండ కాలం వేడిఎక్కువ కనుక రా రైస్ ఇక్కడ నడవదు. నూకలయితది. ఇంత కాలం అమ్మింది అదే..కేంద్రం కొన్నది అదే. ఎందుకు కొనవో చెప్పు అని సూటిగా ప్రశ్నించారు.

## జిల్లాలో వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 (ప్రజాపాలన) : జిల్లాలో కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రెండు డోసుల టీకా తీసుకునే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జన కపూర్ రైతు వేదికలో జిల్లా కలెక్టర్లు రాజేశం, వరుణ్ రెడ్డి తో కలిసి వ్యాక్సినేషన్, వరి ధాన్యం, కొనుగోలు ఓటర్ జాబితా, ధరణీ, కళ్యాణలక్ష్మి, తదితర అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా మండలాల తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,సంబంధిత శాఖల అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తి చేయాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల వారీగా వ్యాక్సినేషన్ కార్యక్రమం మొదటి డోసు తీసుకున్న వారు, రెండవ డోసు తీసుకున్నవారి పూర్తి వివరాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారి రత్నమాల,వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్,సురేందర్, ఆర్డి వో లు దత్తు, చిత్రు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు న్యాయం చేయాలి: ఎస్ ఎఫ్ ఐ

ఎర్రుపాలెం డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి:చనిపోయిన విద్యార్థులకు ఇరవై అయిదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి. ఇంటర్ బోర్డును ప్రక్షాళన చేసి బోర్డు కార్యదర్శిని తొలగించాలి. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల బంద్ విజయవంత%శ% ఎస్ ఎఫ్ ఐ ఎర్రుపాలెం మండలం అధ్యక్షుడు నండ్రు శ్రీనివాస్. బనిగండ్లపాడు %c% ఎర్రుపాలెం కాలేజీలను బంద్ చేసి అనంతరం వాళ్లతో ర్యాలీ జరిపిన ఎస్ఎఫ్ఐ మండలం అధ్యక్షుడు నండ్రు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డును ప్రక్షాళన చేసి బోర్డు కార్యదర్శిని తొలగించాలి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో చాలా తక్కువ శాతం(49%) పాస్ కావడం, పాసైన వారిలో కూడా అనేక మంది విద్యార్థులకు తక్కువ మార్కులు రావడం ఇంటర్ బోర్డు వైఫల్యానికి నిదర్శనం. కరోనా కారణంగా విద్యార్థులకు సరిగ్గా క్లాస్ లు జరగలేదు. విద్యార్థులు కూడా ఎవ్వరు పరీక్షలు రాయడానికి సంసిద్ధంగా లేని సమయంలో ఎలా రాసిన పాస్ చేస్తాము నామ మాత్రపు పరీక్షలే అన్న ఇంటర్ బోర్డు తప్పుడు నిర్ణయాల వలన ఇంత తక్కువ రిజల్ట్ వచ్చిందని ఇప్పుడు వచ్చిన రిజల్ట్ లో ఫెయిలైన విద్యార్థుల్లో కొందరు పదో తరగతిలో 10/10



జీపీఏ గ్రేడ్ వచ్చిన వారు కూడా ఉండటం ఈ పరీక్షల నిర్వహణ సమంజసం కాదనే విషయాన్ని తెలియజేస్తోంది. ఏప్రిల్ లో నిర్వహించాల్సిన పరీక్షలను ఆరు నెలలు ఆలశ్యంగా పెట్టినారు. కోవిడ్ వలన కాలేజీలు పనిచేయని విపత్కర పరిస్థితుల్లో పరీక్షలు పెట్టినా విద్యార్థులు రాయలేరనే విషయాన్ని ఎస్ ఎఫ్ ఐ మిగితా, విద్యార్థి, తల్లిదండ్రుల సంఘాలు చెప్పినా వినకపోవడం బోర్డు బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఇప్పటికైనా ఫెయిలైన విద్యార్థుల్లో ఆందోళనను, వత్తిడిని నివారించడానికి బోర్డు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. డిమాండ్స్ ఫెయిలైన విద్యార్థులకు ఉచితంగా రివాల్యువేషన్ చేయాలి. ఇంటర్ బోర్డును ప్రక్షాళన చేసి బోర్డు కార్యదర్శిని తొలగించాలి. మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. విద్యార్థుల ఆత్మహత్యలను నిరోధించాలి. ఇంటర్ విద్యార్థుల మరణాలపై స్పందించని విద్యాశాఖ మంత్రి ని తొలగించాలి. ఈ కార్యక్రమంలో ఎరుపాలెం మండల కమిటీ సభ్యులు పేరు రాణి,కావ్యాశ్రీ,అనిత,మనస, షేక్ జన్ ఎస్ కార్తిక్,మస్థాన్ వాలి,అభీ భాష, పవన్,దిలీప్ పాల్గొన్నారు...

## బస్తాలు మోస్తూ నిరసన తెలిపిన ఎమ్మెల్యే సండ్ర..



తల్లాడ, డిసెంబర్ 20 (ప్రజా పాలన న్యూస్):తెలంగాణ రైతాంగం పండించిన ధాన్యం పంట కొనుగోలు పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలపాలని కేసీఆర్ పిలుపుమేరకు సోమవారం తల్లాడలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. రైతులతో ధాన్యం బస్తాలను మోస్తూ ఎడ్లబండ్లతో, నల్ల బ్యాడ్జీలతో,ప్లకార్డులతో కేంద్ర బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మను శవయాత్రగా ర్యాలీ నిర్వహించి చావు డప్పు కొట్టి తల్లాడ రింగ్ సెంటర్ నందు దిష్టి బొమ్మను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిసాల ప్రమీల, టి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, రాష్ట్ర సర్పంచుల వైస్ ప్రెసిడెంట్ నా రపోగు వెంకట్, సర్పంచుల మండల అధ్యక్షుడు శీలం కోటరెడ్డి, మండల కో ఆపేక్షన్ ఈసుబ్, జోన్ కమిటీ అధ్యక్షుడు దగ్గుల శ్రీనివాస రెడ్డి, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, టి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు జి.వి.ఆర్, సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, సర్పంచ్ లు తూము శ్రీనివాసరావు, జొన్నలగడ్డ కిరణ్, ఎంపీటీసీ రుద్రాక్ష బ్రమ్మం, ఇ౦జం.కృష్ణార్జున్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గట్టుమైసమ్మ దేవస్థానం చైర్మన్ బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం



మేడిపల్లి, డిసెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) :ఘట్కేసర్ లోని శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ గుట్ట దేవస్థానం చైర్మన్, బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పోచారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్కేసర్ తెరాస పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఆలయ చైర్మన్ గా మామిండ్ల చిత్తారి యాదవ్,డైరెక్టర్లుగా కందకట్ల పద్మారెడ్డి,బొక్క జంగారెడ్డి,ఎర్రోల్ల మైసయ్య,దయ్యాల లలితలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ బోర్డ్ మెంబర్స్, అధికారుల సహకారంతో ఆలయ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కౌడే పోచయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు వప్పుల అంజిరెడ్డి,కౌన్సిలర్లు,ట్రస్ట్ బోర్డునెంబర్లునాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి మారుపేరు తెలంగాణ రాష్ట్రం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 20 డిసెంబర్ ప్రజాపాలన : మత సామరస్యానికి మారుపేరు తెలంగాణ రాష్ట్రం అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్ లో క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్రిస్మస్ బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవ సమాజానికి పునాదులు వేసిందని, తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ లికేసీఆర్లి గారి పాలనలో తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలు, మతాల మధ్య అంతరాలను తొలగించేందుకు అన్ని పండుగలకు ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్లకు కానుకగా దుస్తుల పంపిణి చేస్తుందన్నారు. మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ లు కన్న కలలను ముఖ్యమంత్రి గౌరవ లికేసీఆర్లి గారు నిజం చేస్తున్నారు అనడానికి క్రిస్మస్, రంజాన్,బతుకమ్మ పండుగలను ప్రభుత్వ పరంగా నిర్వహించి ప్రజామెప్పు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తేవాలి: ఏ.ఐ.టి.యు.సి



జగిత్యాల, డిసెంబర్ 20 ( ప్రజాపాలన ప్రతినిధి): భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలకై భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తేవాల్సిన అవసరం ఉందని వెంటనే తమ వినతిని ప్రభుత్వానికి నివేధించాలని ఎ.ఐ.టి.యు.సి. జగిత్యాల జిల్లా కార్యదర్శి ఎండి. ముక్రం కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏఓ నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముక్రం మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనాలకై సెస్ రూపంలో పన్నులు వసూలు చేస్తున్నారని అయినా ఈ నిధులు కార్మికులకు ఏ రూపంలోనూ అందడం లేదన్నారు. ప్రమాదాలకు కార్మికులు గురై మృత్యువాత పడితే ఆయా కుటుంబాలను ఆదుకునే వారు లేరన్నారు. అందుకే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తేవాల్సిన అవసరం ఉందని ముక్రం అన్నారు. అందులోనూ ప్రతి లేబర్ ఆఫీసులో ప్రత్యేకంగా ఇద్దరు అధికారులను నియమించాలని పాత లేబర్ కార్డులను రేన్యూవల్ చేయాలని లేబర్ ఆఫీసులో పెండింగులో ఉన్న ఫైల్స్ క్లియర్ చేయాలని మండలాల్లో పట్టణాల్లో సంఘ భవనాలకు స్థలం కేటాయించి ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సంయుక్త కార్యదర్శి వెన్న సురేష్ మాడిశెట్టి కిరణ్ ఎండి ఉస్మాన్ కోరుకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి

**కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్**



వికారాబాద్ బ్యూరో 20 డిసెంబర్ ప్రజాపాలన : యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు చేయమని చెప్పిన కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని వీడాలని కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కరీంపూర్ గ్రామ సర్పంచ్ సుందరి అనిల్ డిమాండ్ చేశారు. సోమవారం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుతో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశంతో కోట్ పల్లి మండల కరీం పూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ సుందరి అనిల్ ఆధ్వర్యంలో కరీంపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం యాసంగిలో వరి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ చావు డప్పు కొట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు రైతులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ విదానాల వల్లే రైతుల ఆత్మహత్యలు



జన్నారం రూరల్ , డిసెంబర్ 20, ప్రజపాలన ప్రతినిధి :ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విదానాల వల్లనే తెలంగాణ లో కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బిజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ ఆరోపించారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. బంగారు తెలంగాణ చేస్తానని గద్దెనెక్కిన కేసీఆర్ తెలంగాణ రైతుల బతుకు లు ఆగం చేస్తున్నాడని అన్నారు. రైతు పండించిన వరి పంటను ఒక గింజ మిగులకుంటా రాష్ట్ర ప్రభుత్వం కోంటుందని అసెంబ్లీలో, ఇతర సమావేశాల్లో చెప్పి నేడు కేంద్రం పై నెపం పెట్టి యాసంగి పంటసాగుపై పూటకోమాట చెప్పుతూ ప్రజలను అయోమయంలో పడేస్తున్నాడని విమర్శించారు. యాసంగి పై వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంట వేయమంటున్న తెలంగాణ సర్కారు ఆరు తడి పంటలకు మద్దతు ధర ప్రకటించా లని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేసుకున్న రాష్ట్రంలో సాగునీటి కోరత తీరిందని , సమృద్ధిగా సాగు నీరు ఉన్నప్పుడు రైతులకు పంట సాగుపై ఆంక్షలు విధించడం ఎంటని ప్రశ్నించారు.

## వధువు పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన ఇంటూరి శేఖర్..



పాలేరు డిసెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోనిజీళ్ళచేరువు గ్రామ ములకలపల్లి రాము (లేటు) కూతురు నవ్య పెళ్ళి కి ఆర్థిక సహాయం 10000/అందించిన ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్. ఇంటూరి శేఖర్,ఈ కార్యక్రమంలో ఐతగాని చిన్న నర్సింహ రావు,శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డు నరేందర్, సీత రామ చంద్ర స్వామి ఆలయ చైర్మన్ చెన్న వెంకన్న, గోగుల అంజయ్య పాల్గొన్నారు.

## సమస్యలను పక్కదారి పట్టిస్తున్న సిఎం కేసిఆర్



జన్నారం రూరల్, డిసెంబర్ 20 ప్రజపాలన: రాష్టంలో విద్యార్థులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కదారి పటించేందుకే సిఎం కేసిఆర్ వరి కోనుగోలు పేరుతో కేంద్ర ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాలు చేపట్టారన ఎన్ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీరటి రాంప్రసాద్ ఆరోపించారు. , ఎన్ఎస్ఎఫ్ మూడవ నిరుద్యోగ దినోత్సవాన్ని పురషరించుకోని బెల్లంపల్లి పట్టణంలో తల పెట్టిన నిరుద్యోగ విద్యార్థి పోరుగర్జన పోస్టలను మండల కేంద్రంలో విడుదల చేశారు. , ముందు రాష్టంలో ఉన్న సమస్యలను పరిష్కరించిన తర్వాతనే కేంద్రంపై సిఎం కేసిఆర్ యుద్ధం ప్రకటించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో స్టేట్ అధికారి ప్రతినిధి నిరటి రాకేష్ లీడరు మహేష్, శివ, సాయి, శవణ్, రాజు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతం

**పి.డి.ఎస్.యు ప్రధాన కార్యదర్శి తిరుపతి**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 ప్రజాపాలన: పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి తెలిపారు. సోమవారం ఇంటర్ బోర్డు విధానాన్ని నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాలల బంద్ పిలుపు లో భాగంగా జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల బంద్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అందరూ 52% మొత్తం పేద విద్యార్థులే మెయిల్ అయినా పరిస్థితి ఈ రాష్ట్రంలోనే ఉందన్నారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. కార్పొరేట్ విద్యా సంస్థలకు సీఎం అమ్ముడుపోయిన పరిస్థితి ఉందన్నారు. తక్షణమే ఇంటర్ విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు బందులో పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు గోలేటి ప్రదీప్, నాయకుడు ప్రశాంత్, భాస్కర్, సుధాకర్, సాయి, నితిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రం వైఖరిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా 'చావు డప్పు'



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్20, ప్రజాపాలన : ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం వైఖరిపై తెరాస శ్రేణులు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. 'ఊరూరా చావు డప్పు' పేరుతో నిర్వహించిన నిరసనల్లో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. పలుచోట్ల ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గ పరిదిలోని హాజీపూర్ , లక్షెట్టి పేట , దండేపల్లి మండలాల్లో చేపట్టిన నిరసన కార్యక్రమాలలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పాల్గొన్నారు. బెల్లం పెల్లి పట్టణం తోపాటు ఇతర మండలాల్లో చెపట్టిన నిరసనలలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో సైతం నిరసనలు కొనసాగాయి. కేంద్ర ప్రభుత్వం, ప్రదాని మోదీ ధిష్ఠి బోమ్మలు దగ్ధం చేసి నిరసనలు తెలిపారు. ఎమ్మెల్యే దివాకర్ రావు ఆధ్వర్యంలో దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు నిరాకరించిన కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు తనయుడువిజిత్ రావు దండేపల్లి మండల్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 21, డిసెంబరు 2021

# చదువులో ధ్యానం

ఒక సంస్కృతిని నాశనం చేయడానికి పుస్తకాలను కాల్చే పనిలేదుబీ జనాన్ని చదవకుండా చూడండి చాలు అంటాడు అమెరికన్ రచయిత రే బ్రాడ్బరీ. ఇదే అర్థం ఇచ్చే వాక్యాన్ని రష్యన్ కవి జోసెఫ్ బ్రాడ్స్కీ ఇంకోలా చెబుతాడు. పుస్తకాన్ని కాల్చడానికి మించిన పెద్ద నేరాలు ఉన్నాయిబీ అందులో ఒకటి వాటిని చదవకపోవడం! చిరిగిన చొక్కానైనా తొడుక్కో, కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అన్న కందుకూరి వీరేశలింగం మనకు ఉండనే ఉన్నారు. చదవడం అనేది ఎంత ప్రాధాన్యత కలిగినదో చెప్పడానికి జార్జ్ ఆర్.ఆర్. మార్టిన్ ఉటంకింపు ఒక్కటి సరిపోతుంది. ప్రపంచాన్ని కుదిపిన 'ఎ గేమ్ ఆఫ్ థ్రోన్స్', అది భాగమైన 'ఎ సాంగ్ ఆఫ్ ఐస్ అండ్ ఫైర్' సిరీస్ సృష్టికర్త అంటాడు: చనిపోయేలోగా ఒక పాఠకుడు వెయ్యి జీవితాల్ని జీవిస్తాడు. ఎప్పుడూ చదవనివాడు మాత్రం ఒకటే జీవితం గడుపుతాడు. చదవడం అనేది ఒక ఈవెంట్. ఒక పోటీ. స్నేహితుల దగ్గర పుస్తకాలు తెచ్చుకోవడం, దాని గురించి మాట్లాడుకోవడం, లైబ్రరీలు, రీడింగ్ రూములు, అద్దె పుస్తకాల షాపులు, పాత పుస్తకాల షాపులు, అక్కడే నిలబడి పుస్తకంలో ఏ కొన్ని పేజీలనో ఆబగా చదువుకోవడం... అదంతా ఒక పాత కథ. వెయ్యి పేజీల పుస్తకమైనా ఇట్టే ముగిసిపోయేది. దిండు సైజు నవలైనా అసలు బరువయ్యేది కాదు. చదవడం అనేది గొప్ప విషయం అని అర్థమవుతూనే, దానికి దూరమైపోవడం కూడా నిజమని తెలుస్తూనే ఏమీ చేయలేని చిత్రమైన స్థితిలో ఉన్నాం.టెలివిజన్ నన్ను చాలా ఎడ్యుకేట్ చేస్తుందిబీ ఎవరైనా టీవీ ఆన్ చేసిన ప్రతిసారీ నేను గదిలోకి వెళ్లి పుస్తకం చదువుకుంటాను అన్నాడు వ్యంగ్యంగా గ్రూచో మార్క్స్. దృశ్యం రావడం అనేది చదవడాన్ని దెబ్బకొట్టిందని అందరికీ ఇప్పుడు తెలిసినదాన్నే అందరికీ తెలియకముందే చెప్పాడీ కమెడియన్. వేగవంతమైన రోజువారీ జీవితంలో నెమ్మదిగా సాగే చదువుకు స్థానం లేకుండా పోయింది. ప్రతిదాన్ని కథనంలో పెట్టాలనే సామాజిక మాధ్యమాల ధోరణి పుస్తకం మీద కాసేపు శ్రద్ధగా చూపు నిలపనీయని స్థితికి తెచ్చింది. ఒక అంచనా ప్రకారం, ప్రింటు కాగితాన్ని చదివేవాళ్లు దాన్ని సగం చదివి వదిలేస్తే, అదే అంశాన్ని డిజిటల్‌లో అయితే ఐదో భాగం చదవడమే ఎక్కువ.అయితే చదవడం అనేది కొంతవరకూ రూపం మార్చుకుంది అని కూడా చెప్పొచ్చు. ఆడియో బుక్ వింటే చదవడం అవుతుందా, అవదా? ఆన్‌లైన్ క్లాసులు వింటే చదవడం వచ్చినట్టా, కాదా? ఏదైనా పీర్ ప్రెషర్. గొప్ప స్వీడిష్ సినిమా చూసినంత మాత్రాన దాన్ని పంచుకోవడానికి ఎవరూ లేకపోతే మళ్లీ సమూహంలో భాగం కావడానికి బిగ్‌బాస్ గురించి మాట్లాడవలసిందే. అందుకే ప్రతి మార్పునూ భౌతిక పరిస్థితులే శాసిస్తాయి. ఈ పరిస్థితులు చాలావరకూ సాంకేతికమని చెప్పక తప్పదు. చదవడం మీద ఆసక్తి ఉన్నవాళ్లను కూడా అందులో మునగనీయని స్థితి.పాము మందును పాము విషంలోంచే తయారు చేస్తారు. పోయిన చోటే వెతుకు అన్నట్టుగా, పోవడానికి కారణమైనదే ఇప్పుడు కొత్తగా ఊతం అవుతోంది. ఏ డిజిటల్ మాధ్యమాలైతే చదువును చంపేశాయని భావిస్తున్నామో అవే మళ్లీ పెరగడానికి కారణమవుతున్నాయి. క్లబ్ హౌజ్ పుస్తకాలను చర్చించడానికి ఉపకరిస్తోంది. ఫేస్‌బుక్ గోడల మీద క థలు, వ్యాసాలు అచ్చవుతున్నాయి. చదివిన పుస్తకాల గురించి మాట్లాడే 'బుక్‌టోక్' విదేశాల్లో బాగా ఆదరణ పొందుతోంది. దీనివలన పుస్తకాల అమ్మకాలు కూడా పెరుగుతున్నాయని చెబుతున్నారు. పుస్తకాలు చదవడం ద్వారా కూడా సెలబ్రిటీలు కావొచ్చని ఇది నిరూపిస్తోంది. టిక్‌టోక్‌లో భాగమైన దీన్ని ఇండియాలో కూడా తిరిగి ప్రారంభం కావొచ్చన్న ఆశాభావాన్ని సంస్థ ఉన్నతాధికారి ఒకరు వ్యక్తం చేశారు.దృశ్యం విసుగెత్తి సృజనకు ఉన్న అవధులను గుర్తుతెస్తుంది. స్వీయ ఊహాత్మక ప్రపంచంలోకి వెళ్లాలంటే శబ్దమే దారి. బహుశా, అందువల్లే మళ్లీ ఆడియో బుక్స్ పాపులర్ అవుతున్నాయి. ఇంకొకటి: ఒకప్పుడు లోకానికి మన ముఖాన్ని చూపుకోవడమనే ఉబలాటం ఎక్కువగా ఉంటుంది. అదింక రొటీన్ స్థాయికి వచ్చేశాక, మన ముఖం కనబడటం అనేది ప్రాధా న్యత కోల్పోతుంది. ప్రైవసీ అనేది గొప్ప ప్రివిలేజ్ అవుతుంది. అందుకే ముఖం కనబడకుండా వినగలిగే, మనగలిగే సామాజిక మాధ్యమాలకు ఆదరణ దక్కుతుంది. అప్పుడు చూడటంలో కన్నా చదవడంలోనే ఎక్కువ ఆనందం దొరికే స్థితి వస్తుంది. బహుశా ప్రపంచం ఈ సంధికాలంలో ఉన్నదేమో. ఈ స్థితిని దర్శించే కాబోలు కొందరు చదువరులు అప్పుడే 'స్లో రీడింగ్' అనేదాన్ని ప్రచారంలోకి తెస్తున్నారు. ప్రతి అక్షరాన్ని ఆబగా కాకుండా, జీర్ణించుకుంటూ, ఆస్వాదించుకుంటూ చదవమని చెబుతున్నారు. ప్రపంచాన్ని ఒకసారి స్లో మోషన్‌లో దర్శించండి. ఇంకా స్ఫుటంగా, స్పష్టంగా, దాని అన్ని సూక్ష్మ వివరాలతో, దానిదైన ప్రత్యేకతలతో. మీ చుట్టూ ఉన్నదే మరింత తదేకంగా, ఏకాగ్రతగా చూడటంలో ఎలాంటి ధ్యానస్థితి ఉంటుందో చదవడంలో కూడా అలాంటిదాన్ని అనుభవంలోకి తెచ్చుకొమ్మని సూచిస్తున్నారు.'ఆధునిక జీవితంలోని వేగాన్ని తగ్గించుకోవడానికి అనుసరించాల్సిన ప్రతిక్రియల్లో నెమ్మదిగా చదవడం ఒకటి' అంటాడు కార్ల్ హెూనోరే. 'ఇన్ ప్రెయిజ్ ఆఫ్ స్లో' అనే పుస్తకాన్ని కూడా రాశాడీ కెనడా పాత్రికేయుడు. ఏ రిజొల్యూషన్స్ చేసుకోవాలా అని ఆలోచిస్తున్నవాళ్లు ఈ రానున్న కొత్త సంవత్సరంలో ఇదొకటి తీర్మానం చేసుకోవచ్చు. చదవడం అనేది ఎటూ ఉంటుంది. కానీ దాని పూర్ణరూపంతో మనలోకి ఇంకేలా చదవాలని ఒక తీర్మానం చేసుకుందాం. ఒక హైకూను చదివినంత మెత్తగా, నెమ్మదిగా చదవడాన్ని ఆనందిద్దాం.

# సవాలుగా మారిన సారథ్యం!



జర్మనీ రాజకీయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ముగిసింది. మరో కొత్త అధ్యాయం మొదలైంది. పదహారేళ్ళ సుదీర్ఘకాలం తర్వాత జర్మనీకి కొత్త సారథి వచ్చారు. అనేక ఒడుదొడుకుల మధ్య 2005 నుంచి ఏకధాటిగా దేశాన్ని విజయవంతంగా ముందుకు నడిపిన ఏంజెలా మెర్కెల్ స్థానంలో ఓలఫ్ షోల్జ్ ప్రపంచ యుద్ధానంతర జర్మనీకి 9వ ఛాన్సలర్ అయ్యారు. సోషల్ డెమోక్రాట్ అయిన ఆయన కొద్ది నెలల క్రితం జరిగిన ఫెడరల్ ఎన్నికలలో తమ పార్టీకి స్వల్ప ఆధిక్యంతో విజయం సాధించి, పెట్టారు. అటుపైన మరో రెండు పార్టీలతో సంకీర్ణ ఒప్పందం కుదుర్చుకొని, అలా మూడు పార్టీల కొత్త సంకీర్ణ ప్రభుత్వపు పగ్గాలు తీసుకున్నారు. ఐరోపాలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ జర్మనీని నవీకరించి, ప్రగతిపథంలో మరింత ముందుకు తీసుకుపోతామని సంకల్పం చెప్పుకున్నారు. షోల్జ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మధ్యేవాద వామపక్ష 'సోషల్ డెమోక్రాటిక్ పార్టీ' (ఎస్పీడీ), దానితో సైద్ధాంతిక వైరుధ్యాలున్న ఉదారవాద 'ఫ్రీ డెమోక్రాట్లు' (ఎఫ్డీపీ), అలాగే 'గ్రీన్స్' ఈ మూడూ తొలిసారిగా కలసి సంకీర్ణ సర్కారు ఏర్పాటు చేస్తున్నాయి. వరుసగా ఆ 3 పార్టీల సాంప్రదాయిక రంగులు ఎరుపు, పసుపు, ఆకుపచ్చ. అచ్చంగా ట్రాఫిక్ లైట్‌లోని వరుసలోనే పార్టీల రంగులూ ఉండడంతో, జర్మనీ రాజకీయాల్లో ఇది 'ట్రాఫిక్ లైట్ సంకీర్ణం'గా పేరు తెచ్చుకుంది. ఈ మూడు పార్టీలూ కలిస్తే పార్లమెంటు దిగువ సభలో మంచి మెజారిటీ ఉంది. దాంతో, తమ 177 పేజీల సంకీర్ణ ఒప్పందానికి ఆమోద ముద్ర వేసుకొని, జనవరి మొదట్లో కొత్త ప్రభుత్వం కొలువు దీరనుంది. ఐరోపా ఖండంలో కొత్త సంబంధాలకు తెర తీయాలనీ, ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూనే, ఖండంలోకెల్లా అతిపెద్ద తమ ఆర్థికవ్యవస్థని డిజిటలీకరణతో పరుగులు తీయించాలనీ భావిస్తోంది. నిష్క్రమిస్తున్న ప్రభుత్వంలో మెర్కెల్ కింద దేశ వైస్ ఛాన్సలర్‌గా ఆర్థిక మంత్రిగా పనిచేసిన రాజకీయ అనుభవం షోల్జ్ సొంతం. కానీ మెర్కెల్‌ను మరిపించేలా చేయడం ఆయనకూ, ఆయన సర్కారుకీ అంత సులభమేమీ కాదు. ఈ నెల 8న పదవి నుంచి విరమించుకున్న మెర్కెల్ మరొక్క 10 రోజులు గనక కొనసాగి ఉంటే, తన రాజకీయ గురువు హెల్మట్ కోల్‌ను అధిగమించి, ప్రపంచ యుద్ధానంతరం అత్యధిక కాలం ఛాన్సలరనే రికార్డు సృష్టించి ఉండేవారు. జర్మనీకి అంతకాలం సారథ్యం వహించిన ఘనత మేడమ్ మెర్కెల్‌ది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో నిరంకుశవాదం పెచ్చరిల్లుతున్న సందర్భంలో తద్భిన్నంగా ఉదారవాద ప్రజాస్వామ్యపు దివిటీ ఎత్తిన నడత ఆమెది. ఇన్నేళ్ళ పదవీకాలంలో జర్మనీ, ఐరోపాలను అనేక సంక్షోభాల నుంచి గట్టెక్కించిన చరిత ఆమెది. సిరియా శరణార్థులను దేశంలోకి అనుమతించడం సహా అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్న నిష్క్రమిస్తున్న ప్రభుత ఆమెది. ఆమె సర్కారు కన్జర్వేటివ్‌లు, ఎస్పీడీల భారీ సంకీర్ణం. మరో విడత దేశానికి సారథ్యం వహించాలని ఆమె కోరుకోలేదు. ఆమె తరువాత ఇప్పుడాయన పీఠమెక్కారు. మునుపటి అధినేత్రి మెర్కెల్‌కు పాలనా దక్షురాలిగా పేరున్నా, అనేక సమస్యలను ఆమె పరిష్కరించలేదని అభియోగం మోపేవారూ ఉన్నారు. సమస్యలను చాప కిందకు నెట్టేస్తూ, అప్పటికి ఏదోలా బండి నడిపిస్తూ వచ్చారని ఆమెను ఆక్షేపించే విమర్శకులూ ఉన్నారు. ఆమె తరువాత గద్దెనెక్కిన షోల్జ్ అనేక అంశాలపై కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని వారి అంచనా. అందుకే, పూర్వాశ్రమంలో లాయరైన షోల్జ్‌కు ఈ అధికార పీఠం పూలపాన్పు కాదు. కార్మిక, ఉపాధి చట్టాలలో నిపుణుడైన ఆయన ముందు అనేక తక్షణ సవాళ్ళున్నాయి. బ్రెగ్జిట్ తాలూకు పరిణామాల్లో ఐరోపా ఇప్పటికీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. బెలారస్‌తో ఐరోపా సమాజపు (ఈయూ) సరిహద్దులోనూ సమస్య ఉంది. ఇంకోపక్క అంతకంతకూ పెరుగుతున్న కరోనా కేసులు ఉండనే ఉన్నాయి. కరోనా మహమ్మారితో పోరాటానికి తక్షణమే అత్యధిక ప్రాధాన్య మిస్తామని షోల్జ్ ప్రకటించారు. అలాగే, సంకీర్ణ సర్కారు అనేక స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలూ పెట్టుకుంది. సంకీర్ణపు ఒప్పందం మేరకు పునర్వినియోగ ఇంధనాల వైపు విస్తరణ సాగించాల్సి ఉంది. కాలుష్యకారక బొగ్గు నుంచి దూరం జరగాల్సి ఉంది. కనీస వేతనాలు పెంచాల్సి ఉంది. అణువిద్యుత్‌కు దశల వారీగా దూరమవుతామన్న పదేళ్ళనాటి సర్కారీ నిర్ణయాన్ని కొనసాగించడమూ కొత్త పాలకులకు తలనొప్పే. ఇప్పటికే కర్బన ఉద్గారాలను అత్యధికంగా వెలువరిస్తూ, ఐరోపాలోకెల్లా విద్యుత్ ఛార్జీలు అధికమైన జర్మనీ అణువిద్యుత్ ఆసరా లేకుండా, దేశంలో కరెంటివ్వడమే కష్టం. అధికార భాగస్వాములైన 'గ్రీన్స్' అభిమతం మేరకు అకర్బనీకరణతో, హరిత ప్రస్థానం మరింత కష్టం. ఇక, విదేశాంగ విధానంలోనూ రష్యా, చైనాలతో వ్యవహారం నల్లేరుపై నడక కాబోదు. భారత్ సంగతికొస్తే, ఐరోపాలో అతి పెద్ద వాణిజ్య భాగస్వామి జర్మనీయే. మన దగ్గర ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల (ఎఫ్డీఐ)కీ అదే కీలకం. కాబట్టి, వాణిజ్యం, హరిత ధనసాయం, సరఫరా వ్యవస్థలపై కొత్త సర్కారు నిర్ణయాలు భారత్‌పై ప్రభావం చూపుతాయి. 1924లో బెర్లిన్‌లో తొలిసారి ట్రాఫిక్ లైట్ పెట్టినప్పుడు అది సరిగ్గా పనిచేస్తుందో, లేదోనని అనుమానించారు. "కానీ సరైన దిశలో, సురక్షితయానానికి అది తప్పనిసరని కాలగతిలో రుజువైంది" అని షోల్జ్ వందేళ్ళ క్రితం సంగతి గుర్తు చేశారు. అలాగే, తమ 'ట్రాఫిక్ లైట్' సంకీర్ణం సైతం జర్మనీ ప్రగతిలో అపూర్వ పాత్ర పోషిస్తుందని ఆయన ఆశిస్తున్నారు. ఆశయంగా పెట్టుకున్నారు. కొత్త సారథి ఆశలు నెరవేరితే, జర్మనీ కొత్త ప్రయాణంలో అది మరో సరికొత్త మజిలీ!

# ఇది ప్రజాస్వామ్య జయకేతనం

సాగుచట్టాలను రూపొందించిన తీరు మన సమాఖ్య విధాన స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం.వాటిని ఆమోదింప చేసుకున్న తీరు పార్లమెంటు పవిత్రతను ధిక్కరించింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సత్యాగ్రహుల పట్ల ప్రభుత్వం అనుసరించిన వైఖరి మన సమున్నత గణతంత్ర రాజ్య సంస్థాపక ఆదర్శాలను ఉల్లంఘించింది. కనుక సాగుచట్టాల ఉపసంహరణ సత్యానికి, సత్యాగ్రహ సమరానికి విజయం. నిరంకుశ పాలకుల దురహంకారంపై విజయం. ఇది అరుదైన గెలుపు. నియంతృత్వ పాలనపై ఇది ఘన విజయం.మోదీ ప్రభుత్వం రద్దు చేసిన మూడు సాగుచట్టాలకు స్వేచ్ఛావిపణి ఆర్థికవేత్తలు మద్దతు నిచ్చారు. అవి రైతుల ఆదాయాన్ని, వ్యవసాయ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని వారు విశ్వసించారు. రైతులు కార్పొరేట్ కంపెనీల దోపిడీకి గురవుతారనే భయంతో వామపక్ష ఆర్థికవేత్తలు వాటిని వ్యతిరేకించారు అయితే నా దృష్టిలో, ఆ సాగుచట్టాలతో అసలు సమస్య వాటిలోని అంశాలతో ముడిపడి ఉన్నది కాదు. ఆ చట్టాలను రూపొందించి, పార్లమెంటులో ఆమోదింప చేసుకున్న తీరుతెన్నులే అసలు సమస్య అని నేను భావిస్తున్నాను ఆ చట్టాలకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన రైతుల నిరసనోద్యమం పట్ల పాలకులు వ్యవహరించిన తీరు కూడా ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధంగా ఉంది. వ్యవసాయాన్ని రాష్ట్రాల జాబితాలోని అంశంగా భారత రాజ్యాంగం నిర్దేశించింది. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా ఆ చట్టాలను రూపొందించింది. చివరకు బీజేపీ పాలిత రాష్ట్రాలను కూడా సంప్రదించలేదు! ఈ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో తెలిసిన విషయమే కనుక ఆ చట్టాలను ప్రధానమంత్రి కార్యాలయమే రూపొందించి ఉంటుంది. ఈ ప్రక్రియలో కేంద్ర వ్యవసాయ మంత్రిని కూడా సంప్రదించి ఉండరనేది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కోట్లాది ప్రజల జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకోవడమనేది మొదటి నుంచీ మోదీ ప్రభుత్వ ప్రత్యేకత. అయితే మన దేశంలో పర్యావరణ వైవిధ్యం అపారంగా ఉన్న దృష్ట్యా వ్యవసాయ రంగానికి సంబంధించిన చట్టాల విషయంలో ఏకపక్షంగా వ్యవహరించడం వివేకవంతమైన చర్య కాదు, కాబోదు. నేల రకాలు, నీటి పారుదల వ్యవస్థలు, పంటసాగు పద్ధతులు మొదలైనవి ఒక్కో రాష్ట్రంలో ఒక్కోవిధంగా ఉంటాయి. మరి అటువంటప్పుడు రాష్ట్రాలతో ఎలాంటి చర్చలు జరపకుండా కొత్త సాగు చట్టాలను ఎలా రూపొందించారు

సరే, ఆ చట్టాలకు సంబంధించిన బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు సైతం సువ్యవస్థిత పద్ధతులకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించలేదు. ప్రజాస్వామ్య సంప్రదాయాలను తూష్ణీంభావంతో చూసింది. వాటిని పార్లమెంటరీ కమిటీకి నివేదించి ఉండవలసింది. అలా చేసినట్టయితే ఆ కమిటీ వ్యవసాయ రంగ నిపుణులతో విస్తృతంగా చర్చించి ఆ బిల్లులను మరింత మెరుగుపరిచి ఉండేది. ఈ బిల్లుల విషయంలోనే కాదు, కోట్లాది ప్రజల జీవితాలలో మౌలిక మార్పులకు దోహదం చేసే ఏ బిల్లు విషయంలోనైనా పార్లమెంటరీ కమిటీలకు నివేదించడం లాంటి ముందు జాగ్రత్తచర్యలతో వ్యవహరించవలసి ఉంది. అటువంటి రీతిలో వ్యవహరించకపోవడమనేది మోదీ సర్కార్ స్వతస్సిద్ధ లక్షణం.లోక్‌సభలో బీజేపీకి మెజారిటీ ఉన్నందున అక్కడ ఆ బిల్లులకు సులువుగా ఆమోదం లభించింది. అయితే ప్రతిపక్షాలకు గణనీయమైన ప్రాతినిధ్యమున్న రాజ్యసభలో పరిస్థితి వేరు. ఆ కారణంగా డిప్యూటీ చైర్మన్ హరివంశ్ ఆ బిల్లులపై చర్చే జరగకుండా చూశారు. మూజువాణీ ఓటుతో బిల్లులు ఆమోదం పొందాయని ప్రకటించారు. ఇలా అప్రజాస్వామికంగా వ్యవహరించడం ద్వారా ఆయన తన పదవీగౌరవాన్ని కళంకపరిచారని చెప్పక తప్పదు. సాగుబిల్లులను ఎవరినీ సంప్రదించకుండా రూపొందించి, పార్లమెంటులో హడావిడిగా ఆమోదింప చేసుకోవడం పట్ల ఉత్తరాది రైతులలో తీవ్ర నిరసన వ్యక్తమయింది. రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతోను, వ్యవసాయరంగ ప్రముఖులతోను చర్చలు జరిపి సాగుబిల్లులను రూపొందించి, పార్లమెంటులో సమగ్రచర్చలతో ఆమోదించి ఉన్నట్టయితే రైతుల స్పందన భిన్నంగా ఉండేందుకు అవకాశముండేది. దీనికి తోడు అంబానీలు, అదానీలు వ్యవసాయ వాణిజ్యరంగంలో ప్రవేశించడం రైతులను భయాందోళనలకు గురి చేసింది. సాగుచట్టాలను ఆమోదించిన తీరు సమాఖ్య పాలనావిధానం, పార్లమెంటు పట్ల మోదీ ప్రభుత్వ తిరస్కార వైఖరికి అద్దం పట్టింది. దీంతో రైతులు సత్యాగ్రహ సమరానికి పూనుకోవడం అనివార్యమయింది. దేశ రాజధాని శివార్లలో తిష్ఠ వేశారు. అహింసాపద్ధతులలో వారు తమ నిరసనోద్యమాన్ని కొనసాగించారు. అయినా ప్రభుత్వం వారిపై తీవ్ర అణచివేతకు పూనుకున్నది. ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన విధేయ మీడియా ఆ ఉద్యమకారులు ఖలిస్తానీవాదులని దుష్ప్రచారం చేసింది! సత్యాగ్రహులు ఏమీ చలించలేదు. చలిగాడ్పులను, వడగాడ్పులను ఓపిగ్గా భరించారు. ఈ క్రమంలో చాలామంది ఆరోగ్యాన్ని కోల్పోయి మరణించారు. అయిప్పటికీ ప్రభుత్వం మానవతాదృక్పథంతో స్పందించలేదు. కేంద్ర మంత్రులు రైతులతో పలుమార్లు సమావేశమై చర్చలు జరిపినా ఎటువంటి సత్ఫలితాలు సమకూరలేదు.అన్నదాతలు అలా నెలల తరబడి అష్టకష్టాలకు లోనవుతూ నిరసనోద్యమాన్ని కొనసాగిస్తున్నా నరేంద్ర మోదీ బహిరంగంగా వారి గురించి ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. వారి సమస్యలను పూర్తిగా ఉపేక్షించారు. పైగా పార్లమెంటులో వారిని 'ఆందోళన్‌జీవులు' అని అపహసించారు. రైతుల నిరసన క్రమంగా దానికదే చల్లారిపోతుందని ఆయన ఆశించారు కానీ, అలా జరగలేదు. ఇంతలో ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తుండడంతో మోదీ ప్రభుత్వం మేల్కొంది. నవంబర్ 19 ఉదయం జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ కొత్త సాగుచట్టాలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. 75 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో 15వ నిమిషాన సాగుచట్టాల రద్దు ప్రకటన వెలువడింది. తన ఐదు దశాబ్దాల ప్రజాజీవితంలో రైతుల శ్రేయస్సుకు తాను ఏవిధంగా కృషి చేసిందీ ఆయన చెప్పుకొచ్చారు. ఏమైనా సాగుచట్టాల ఉపసంహరణ చాలా ప్రాధాన్యమున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఎందుకంటే మోదీ అనేకసార్లు తన చర్యల ద్వారా అసంఖ్యాక ప్రజలను ఎనలేని కష్టనష్టాలకు గురి చేశారు. తన చర్యలు, నిర్ణయాలతో అసంఖ్యాకమైన అన్నదాతలు నానా అవస్థలకు గురి కావడం పట్ల ఆయన తన ప్రసంగంలో పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. మోదీ ఇలా విచారం వ్యక్తం చేయడం ఇదే మొదటిసారి. 2002 గుజరాత్ మారణకాండను గుర్తుచేసుకోండి. మోదీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ ఘోరం సంభవించింది. అయితే ఆయన ఎన్నడూ ఆ విషయమై ఎలాంటి విచారం వ్యక్తం చేయలేదు. సంవత్సరాల అనంతరం ఒక విదేశీ పాత్రికేయుడు ఆ మారణకాండ గురించి ప్రశ్నించినప్పుడు ఆ అల్లర్లలో మరణించిన వారి ప్రారబ్ధాన్ని ప్రమాదవశాత్తు కారు కింద పడి నలిగిపోయిన ఒక కుక్కపిల్ల దురవస్థతో పోల్చారు! ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను తన నిర్ణయాలకు బాధితులయిన వారి విషయమై మోదీ ఎప్పుడూ ఎలాంటి విచారం వ్యక్తం చేయలేదు, ఒక్క సానుభూతి వాక్యమూ మాట్లాడలేదు. 2016లో దేశ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేసిన పెద్ద నోట్ల రద్దు విషయంలో గానీ, వలస కార్మికులను అంతులేని విషాదాలకు గురి చేసిన 2020లో లాక్‌డౌన్ విషయంలో గానీ మోదీ ఎప్పుడూ కించిత్ పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. పెద్దనోట్ల రద్దుతో లక్షలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి. ఆర్థికవ్యవస్థ తలకిందులై లక్షలాది కార్మికులు, ఉద్యోగులు వీధి పాలయ్యారు. అయినా మోదీ ఈ వాస్తవాన్ని గుర్తించడానికి నిరాకరిస్తూ వచ్చారు. పెద్దనోట్ల రద్దు దేశ ఆర్థికవ్యవస్థకు పెద్ద మేలు చేసిందని మోదీ, ఆయన మద్దతుదారులు ఇప్పటికీ వాదిస్తూనే ఉన్నారు. లాక్‌డౌన్ కాలంలో వలసకార్మికుల వెతలు ఇంకా దేశప్రజల స్మృతిలో పచ్చిగానే ఉన్నాయి. ఈ వాస్తవాలను గుర్తించినందువల్లే కాబోలు ప్రధాని మోదీ ఎట్టకేలకు తన పాత వైఖరులకు భిన్నంగా వ్యవహరించారు. జాతి నుద్దేశించి చేసిన ప్రసంగంలో రైతులకు క్షమాపణలు చెప్పారు.ఐదు సంవత్సరాల క్రితం ఇదే నవంబర్ మాసంలో ఒకరోజు రాత్రి ప్రధాని మోదీ ఆకాశవాణి, దూరదర్శన్ లో జాతి నుద్దేశించి ప్రసంగిస్తూ రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. అప్పట్లో ఉత్తరప్రదేశ్ శాసనసభకు జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే పెద్దనోట్ల రద్దుకు మోదీ పూనుకున్నారని పరిశీలకులు భావించారు. పెద్దనోట్ల రద్దు వల్ల ప్రత్యర్థి పార్టీల ఆర్థికవనరులు నిర్వీర్యమై పోతాయనే భావనతోనే ఆయన అప్పుడు ఆ నిర్ణయం తీసుకున్నారని భావించారు. ఈ నవంబర్‌లో కూడా అంతే నాటకీయరీతిలో సాగుచట్టాల ఉపసంహరణ నిర్ణయాన్ని యూపీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే తీసుకున్నారనే భావన వ్యక్తమవుతోంది.

## సీఎం సహాయనిధి 2 లక్షల చెక్కు అందజేత: ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, డిసెంబర్,20 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణం అరవింద్ నగర్ కు చెందిన కనపర్తి శ్రీకాంత్ సౌమ్యలకు కుమారునికి పుట్టుకతోనే పలు సమస్యలు ఏర్పడగా వైద్యానికి గాను పలు ఆస్పత్రుల్లో సుమారు 5 లక్షలకు పైగా ఖర్చయ్యాయి. అనంతరం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారి కుటుంబ పరిస్దితిని చూసి చలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సీఎం ప్రత్యేక నిధికి పంపారు. దీంతో ఆయనకు ఇటీవల రెండు లక్షలు మంజూరవ్వగా ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సాయం తమకు ఊరటనిచ్చిందని తమకు సహకరించి మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్ పర్సన్ దావా వసంత, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, నాయకులు, తదితరులు ఉన్నారు.

## గురుకుల విద్యార్థులను అభినందించిన కలెక్టర్ రవి




జగిత్యాల, డిసెంబర్ 20 ( ప్రజాపాలన ప్రతినిధి): గురుకుల కళాశాలలో విద్యను అభ్యసించి ఆ గురుకులాలకే వన్నె తెచ్చేలా ఇంటర్ ప్రథమ సంవత్సరం లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి అభినందించారు. మల్యాల మండలంలోని తాటిపెల్లి తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపిసిలో ఎలగందుల రవళి రాష్ట్ర స్టాయిలో 466/470 సాధించి రాష్ట్రంలో రెండో స్థానం సాధించారు. అలాగే భోగ కీర్థి 463, దీప్తి 461, బై. పి.సి.లో నల్ల హారిక 431, మీనాక్షి 427, శ్రీజ 425 మార్కులను సాధించారు. రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలో ఇదే గురుకులానికి చెందిన లహరి ఉత్తమ చిత్ర ప్రదర్శనను ప్రదర్శించి జాతీయస్థాయి లో 2022 లో జరిగే పోటీకి ఎంపికయ్యారు. గురుకుల విద్యార్థుల ప్రతిభను గుర్తించిన కలెక్టర్ రవి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగానే ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల కీర్తిని రాష్ట్ర స్థాయిలో నిలిపిన విద్యార్థులు అభినందనీయులన్నారు. ఇలాగే ఇష్టపడి చదువులు కొనసాగించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని మీరందరూ మరికొందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు ప్రశాంత్ కుమార్, సురేందర్ రెడ్డి తోపాటు విద్యార్థులు ఉన్నారు.

## బి.జె.పి.నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

### జిల్లా దళితమోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయన



జగిత్యాల, డిసెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): ధర్మపురి అసెంబ్లీ పరిధిలోని వెల్గటూర్, బుగ్గారం, ధర్మపురి, గొల్లపల్లి మండలాలలో అర్ధరాత్రి పూట బిజెపి నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అప్రజాస్వామికమని జిల్లా దళితమోర్చా అధ్యక్షులు అలగుర్తి లక్ష్మీనారాయన అన్నారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. అనంతరం జిల్లా దళితమోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు పెట్టుబడి రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల బాధలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతుల పక్షాన ఉద్యమిస్తున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను అర్ధరాత్రి పూట అరెస్ట్ చేస్తూ భయభ్రాంతులకు గురిచెస్తున్నారని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యే లు పర్యటించిన సమయాల్లో రైతుల పక్షాన వినతిపత్రం ఇచ్చే అవకాశాన్ని బిజెపి శ్రేణులకు లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్ట్ లను ముందుపెట్టి బిజెపి నేతలను అణచివేయాలని చూస్తోందని ఇది అప్రజాస్వామికమని అన్నారు.

## ర్యాలీని ప్రారంభించిన శీలం కోటారెడ్డి..



తల్లాడ, డిసెంబర్ 20 (ప్రజా పాలనన్యూస్): తల్లాడ మండలంలోని రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు పై కేంద్ర వైఖరిని నిరసిస్తూ నల్ల టీ షర్టు, నల్లబ్యాడ్జీలు ధరించి తల్లాడ మండల కేంద్రంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో జరగనున్న మహా ధర్నాకి రామానుజవరం-లక్ష్మీపురం గ్రామాలకు చెందిన 100 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో బయలుదేరిన ర్యాలీని సర్పంచ్ శీలం కోటారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం మొండి వైఖరిని మార్చుకోవాలని, ఇంకనైనా ధాన్యం కొనుగోలు చేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాలని, లేదంటే రైతుల కోసం పోరాటాన్ని ఉదృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు శీలం శివ పార్వతి, మాజీ ఎంపిటిసి పిల్లి కృష్ణయ్య, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు ఐలూరు నర్సిరెడ్డి, కురిచేటి శ్రీకృష్ణ, లక్ష్మిపురం మాజీ సర్పంచ్ జంగా సత్యనారాయణ రెడ్డి,వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

# జీనియస్ 2022లో పాల్గొనేందుకు చివరి తేదీ డిసెంబర్ 31

### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండల రావు



బోనకల్, డిసెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి:: జీనియస్ 2022 పోటీలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకోవడానికి 31 డిసెంబర్ 2021 చివరి తేదీ అని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండల రావు తెలిపారు. బోనకల్ మండలం చొప్పకట్ల పాలెంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొనేందుకు తెలుగు వారందరూ అర్హులేనని తెలిపారు. వ్యక్తిలోని ప్రతిభను వెలికి తీసేందుకు, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చొప్పకట్లపాలెం గ్రామంలోని తన్నీరు జగ్గయ్య విజ్ఞాన కేంద్రంలో 2021 నుండి జీనియస్ పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీనియస్ 2022 మొదటి భాగం పరీక్ష 9 జనవరి 2022న జరుగుతుందన్నారు. ఈ పోటీలో పాల్గొనదలచిన వారు రెండు వందల రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ వివరాలను 9866925937 నెంబర్కు వాట్సాప్ చేయవలెను. జీనియస్ 2022 పూర్తి వివరాలు, ఇతర సందేహాలు నివృత్తి కోసం ఎంట్రీ ఫీజు చెల్లించిన వారందరికీ వాట్సాప్ గ్రూప్ ని క్రియేట్ చేయడం జరుగుతుందని పల్లా కొండల రావు తెలిపారు. మొదటి భాగం పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా టాప్ 20 మందిని సెలెక్ట్ చేసి వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి పది రౌండ్ల తో కూడిన జీనియస్ 2022 టేలెంట్ షో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో టాప్ గా నిలచిన పదిమందికి కలిపి వారు పొందిన మార్కుల ఆధారంగా 25 వేల రూపాయలను బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్ కూడా ఇవ్వడంజరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్థాయిలో క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో బైపీసీలో ఖమ్మం జిల్లా ఫస్ట్ ర్యాంక్ రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన శీలం గౌతమి కి సన్మానం ఆర్థిక సహాయం అందజేత ఉంటుందని తెలిపారు. తెలంగాణ పోరాట యోధుడు బొప్పాల సీతారామయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రమేష్, అజయ్ కుమార్ లతో పాటు గ్రామంలోని పలువురు పెద్దల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా జీనియస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పల్లా కొండల రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కోశాధికారి కొండేటి అప్పారావులు పాల్గొన్నారు.

# కేంద్రం రైతు వ్యతిరేక విధానాన్ని మార్చుకోవాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 20 డిసెంబర్ ప్రజాపాలన : కేంద్రం రైతు వ్యతిరేక విధానాన్ని మార్చుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హెచ్చరించారు. సోమవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో, మోమిన్ పేట్ మండల కేంద్రంలో నల్ల చొక్కాలు, నల్ల మాస్కులు ధరించి స్వయంగా పాడే మోస్తూ, దప్పు కొడుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ధాన్యం కొనుగోళ్ల విషయంలో మొండి వైఖరి అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరు సరైనది కాదని అందుకు నిరసనగా వికారాబాద్ నియోజకవర్గంలో జరిగిన ధర్నాలలో పాల్గొన్నారు. తెలంగాణలో సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు వరి దిగుబడి కూడా పెరిగిందని, ఐతే కేంద్రం తీరు వల్లే ఇప్పుడు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అష్టకష్టాలు పడే పరిస్థితి వచ్చిందని, యాసంగిలో ధాన్యమంతా కొంటామని కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం వడ్లు కొనడం ఆపొద్దని, రైతుల ఉసురు తీయొద్దని, రైతు వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని ఎట్టి పరిస్థితులలో వడ్లు కొని తీరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఈడబ్ల్యూఐడిసి చైర్మన్ నాగేందర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



మేడిపల్లి, డిసెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా సీఎం కేసీఆర్ పిలుపుమేరకు ఉప్పల్ చౌరస్తాలో స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నాయకులు ధర్నా నిరసనలు చేపట్టారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ వ్యతిరేక నిర్ణయాలపై టీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తామన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ అధినాయకుడు కేసీఆర్ పూర్తిగా రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవి కుమార్ ,బద్దం భాస్కర్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్క సుధాకర్, ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి యువజన అధ్యక్షుడు అరటికాయల వంశీ ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు గౌరిగి ఐలేష్ ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుగురి శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు అనిత రెడ్డి, రాజ వర్ధన్ గుప్తా, వేముల వెంకట్ రెడ్డి, నయా వెంకట్రావు ,ఆన్య వెంకటేష్, పోగుల సోమిరెడ్డి, జగన్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యా సంస్థలు బంద్ చేసి అనంతరం నాగార్జునసాగర్ హైవే పై రాస్తారోకో చేయడం జరిగింది రాస్తారోకో చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మస్కు చరణ్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలు వచ్చి 3 రోజులు అవుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఇప్పటికీ ఇంటర్ బోర్డు నుంచి కానీ విద్యాశాఖ మంత్రి నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం చాలా దుర్మార్గం అని అన్నారు.వరసగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం నుండి కనీస స్పందన ఎందుకు లేదు ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రాణాలు అంటే అంత సులువా అని ప్రశ్నించారు. గతంలో గ్లోబారిన ఏజెన్సీ తప్పిదాల వలన 27 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇంటర్ బోర్డ్ మొత్తం ఎప్పుడు వివాదాస్పదమైన నిర్ణయాలకు కేంద్రంగా ఉంది రిజల్ట్ ఇచ్చే ప్రతి సందర్భంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అందుకే ఇంటర్ బోర్డు ను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిందిగా %ాఖీ×% డిమాండ్ .విద్యార్థుల ఆత్మహత్యల పై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించాలి.విద్యాశాఖ మంత్రి ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లి%ాఖీ×% ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు శ్రీకాంత్ , నాయకులు తరంగ్ , వినోద్ , భాను , మని , శ్రీనివాస్ , విక్రమ్ , సూర్యలి,తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ జంగయ్య కుటుంబానికి జిపి యూనియన్ ఆర్థిక సాయం అందజేత



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం పరిధిలో జపాల్ గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జపాల కారోబార్ జంగయ్య కుటుంబానికి సోమవారం నాడు గ్రామపంచాయతీ యూనియన్(సీఐటీయూ) తరఫున ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. జంగయ్య కు అమ్మాయి,అబ్బాయి ఉన్నారు. యూనియన్ కార్మికులు చేసిన ఆర్థిక సాయం అమ్మాయి పేరుమీద రు. 21000లు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పొచమోని కృష్ణ, గ్రామపచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గ్యార పాండు, మండల గౌరవ అధ్యక్షులు శంకరయ్య, కోషాధి కారి భాస్కర్, నాయకులు జగన్,శంకరయ్య,మల్లేష్, యాదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరి తోనే విద్యార్థుల ఆత్మహత్యలు

### ఎన్. ఎస్.యు.ఐ. పట్టణ అధ్యక్షుడు పుల్ల మహేష్




జగిత్యాల, డిసెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, అవలంబించిన మొండి వైఖరితోనే ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య లకు కారణమవుతున్నా ఎన్. ఎస్.యు.ఐ. పట్టణ అధ్యక్షుడు పుల్ల మహేష్ అన్నారు. ఎన్. ఎస్.యు.ఐ. రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్ పిలుపు మేరకు సోమవారం జగిత్యాల పట్టణంలోని కళాశాలల బంద్ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పుల్ల మహేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా పాఠాలు బోధించారని, అయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సెల్ ఫోన్స్, నెట్ సౌకర్యం లేక పాఠాలు వినలేకపోయారన్నారు. ఇంటర్ విద్యార్థులను ఎలాంటి పరీక్షలు లేకుండానే పాస్ చేస్తామని ముందుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మాత్తుగా పరీక్షలు నిర్వహించడంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కాలేకపోయారన్నారు. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయకుండా కేవలం పరీక్ష ఫీజులతో తమ ఖజానా నింపుకోవడం లక్ష్యంగా పరీక్షలు నిర్వహించి అమాయక విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు ఆడుకుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్లే రాష్ట్రంలో అనేకమంది విద్యార్థులు ఇంటర్ లో ఉత్తీర్ణులు కాలెక మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులను పాస్ చేయాలని, మృతి చెందిన విద్యార్థులకు ఎక్స్ గేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.యు.ఐ. నాయకులు మహేష్, రాజ్ కుమార్, శరత్, వివేక్, అజయ్ పాల్గొనారు.

## ఇంటర్మీడియట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :భారత విద్యార్థి ఫెడరేషన ఎస్ ఎఫ్ ఐ ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యా సంస్థలు బంద్ చేసి అనంతరం నాగార్జునసాగర్ హైవే పై రాస్తారోకో చేయడం జరిగింది రాస్తారోకో చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మస్కు చరణ్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలు వచ్చి 3 రోజులు అవుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఇప్పటికీ ఇంటర్ బోర్డు నుంచి కానీ విద్యాశాఖ మంత్రి నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం చాలా దుర్మార్గం అని అన్నారు.,వరసగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం నుండి కనీస స్పందన ఎందుకు లేదు ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రాణాలు అంటే అంత సులువా అని ప్రశ్నించారు గతంలో గ్లోబారిన ఏజెన్సీ తప్పిదాల వలన 27 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇంటర్ బోర్డ్ మొత్తం ఎప్పుడు వివాదాస్పదమైన నిర్ణయాలకు కేంద్రంగా ఉంది రిజల్ట్ ఇచ్చే ప్రతి సందర్భంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అందుకే ఇంటర్ బోర్డు ను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ .విద్యార్థుల ఆత్మహత్యల పై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించాలి.విద్యాశాఖ మంత్రి ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు శ్రీకాంత్ , నాయకులు తరంగ్ , వినోద్ , భాను , మని , శ్రీనివాస్ , విక్రమ్ , సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## దళిత అవార్డు గ్రహీత దుర్గం గోపాల్ ను సన్మానించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి: డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలకు వివరిస్తూ, చైతన్య పరుస్తున్న మంచిర్యాల జిల్లా సోమగూడెం భారత్ కాలనీకి చెందిన దుర్గం గోపాల్ 2021 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డు గ్రహీత దుర్గం గోపాల్ ను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ,ఆయన క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి కోసం గోపాల్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతకాని రాష్ట్ర అధ్యక్షులు జాడి సమ్మయ్య, బోర్లకుంట ప్రభాకర్, దాగం మల్లేష్, కలాలి నరసయ్య, రామ్ చందర్, మాల మహానాడు నాయకులు ఆసాడి మధు, పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు న్యాయం చేయాలి: ఎస్ఎఫ్ఐ



మధిర డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ కార్యాలయం ఎదుట భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మధిర టౌన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఫెయిలైన విద్యార్థులకు పాస్ మార్కులు ఇచ్చి వారికి ప్రమోట్ చేయాలని, తక్కువ మార్కులు వచ్చిన వారికి ఫ్రీగా రీవాల్యుయేషన్ చేయాలని ,విద్యార్థుల ఆత్మహత్యలను ఆపాలని, చనిపోయిన విద్యార్థులకు ఇరవై అయిదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, మధిర పట్టణ మండలాల్లో జూనియర్ కాలేజీలను బంద్ చేయడం జరిగింది.. అనంతరం భగత్ సింగ్ సెంటర్ లో రోడ్డు దిగ్బంధనం చేయడం జరిగింది ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వడ్రాణపు మధు మాట్లాడుతూ :- ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో చాలా తక్కువ శాతం(49%) పాస్ కావడం, పాసైన వారిలో కూడా అనేక మంది విద్యార్థులకు తక్కువ మార్కులు రావడం ఇంటర్ బోర్డు వైపల్యానికి నిదర్శనం... కరోనా కారణంగా విద్యార్థులకు సరిగ్గా క్లాస్ లు జరగలేదు... విద్యార్థులు కూడా ఎవ్వరు పరీక్షలు రాయడానికి సంసిద్ధంగా లేని సమయంలో ఎలా రాసిన పాస్ చేస్తాము నామ మాత్రపు పరీక్షలే అన్న ఇంటర్ బోర్డు తప్పుడు నిర్ణయాల వలన ఇంత తక్కువ రిజల్ట్ వచ్చిందని ఇప్పుడు వచ్చిన రిజల్ట్ లో ఫెయిలైన విద్యార్థుల్లో కొందరు పదో తరగతిలో 10/10 జీపీఏ గ్రేడ్ వచ్చిన వారు కూడా వుండటం ఈ పరీక్షల నిర్వహణ సమంజసం కాదనే విషయాన్ని తెలియజేస్తోంది. ఏప్రిల్ లో నిర్వహించాల్సిన పరీక్షలను ఆరు నెలలు ఆలశ్యంగా పెట్టినారు. కోవిడ్ వలన కాలేజీలు పనిచేయని విపత్కర పరిస్థితుల్లో పరీక్షలు పెట్టినా విద్యార్థులు రాయలేరనే విషయాన్ని %వాఖీ×% మిగితా, విద్యార్థి, తల్లిదండ్రుల సంఘాలు చెప్పినా వినకపోవడం బోర్డు బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఇప్పటికైనా ఫెయిలైన విద్యార్థుల్లో ఆందోళనను, వత్తిడిని నివారించడానికి బోర్డు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. డిమాండ్ఫెయిలైన విద్యార్థులకు పాస్ మార్కులు వేసే ప్రమోట్ చేయాలిఇంటర్ బోర్డును ప్రక్షాళన చేసి బోర్డు కార్యదర్శిని తొలగించాలి. మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.. మరణించిన ఒక్కొక్క విద్యార్థికి 25 లక్షల చొప్పున ఎక్స్గ్రేషిచెల్లించాలి. విద్యార్థుల ఆత్మహత్యలను నిరోధించాలి. ఇంటర్ విద్యార్థుల మరణాలపై స్పందించని విద్యాశాఖ మంత్రి ని తొలగించాలి...ఈ కార్యక్రమంలో టౌన్ %డ% మండల కమిటీ సభ్యులు సభ్యులు పేరు స్వామి, ప్రదీప్, జగదీష్, రాకేష్, రవి, రాజు, రాజేష్, రవీంద్ర, జగన్, గీతా, లక్ష్మి, నిహారిక, ధనలక్ష్మి, ప్రియాంక, అనూష తదితరులు పాల్గొన్నారు...

## దేవిదేవతల చిత్రపటాలను సరైన పద్ధతిలో నిమజ్జనం చేయండి : ధర్మో రక్షతి రక్షితః ట్రస్ట్



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :మనం నిత్యం పూజించే దేవి దేవతల చిత్ర పటాలను, పూజించిన తరువాత చెట్ల దగ్గర గుడిలో వదిలేయడం కాకుండా సరైన పద్ధతిలో నిమజ్జనం చేయాలని ధర్మో రక్షతి రక్షితః ట్రస్ట్ ఆధ్వర్యంలోని దేవిదేవతల చితపటాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు జి.ఎస్ మూర్తి అన్నారు. శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి సూచనతో తమ సంస్థ చిత్రపటాలను సేకరించి శాస్త్రోక్తంగా హోమం చేసి అగ్నిదేవునికి సమర్పిస్తామని తెలిపారు. భాగ్యనగరం లోని 150 డివిజన్ల లో సబ్ కమిటీ లను ఏర్పాటు చేశామని,చిత్రపటాల సేకరణ కు 9637474999 నెంబర్ సంప్రదించగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చనిపోయిన విద్యార్థులకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి: ఎస్ఎఫ్ఐ బోనకల్ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల బంద్ విజయవంతం**




బోనకల్, డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యాసంస్థల బంద్ భాగంలో బోనకల్ కాలేజీలను బంద్ చేసి అనంతరం వాళ్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కార్యదర్శి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో చాలా తక్కువ శాతం(49%) పాస్ కావడం, పాసైన వారిలో కూడా అనేక మంది విద్యార్థులకు తక్కువ మార్కులు రావడం ఇంటర్ బోర్డు వైపల్యానికి నిదర్శనం అని ,కరోనా కారణంగా విద్యార్థులకు సరిగ్గా క్లాస్ లు జరగలేదనీ ,విద్యార్థులు కూడా ఎవ్వరు పరీక్షలు రాయడానికి సిద్ధంగా లేని సమయంలో ఎలా రాసిన పాస్ చేస్తాము నామ మాత్రపు పరీక్షలే అన్న ఇంటర్ బోర్డు తప్పుడు నిర్ణయాల వలన రిజల్ట్ వచ్చిందని ఇప్పుడు వచ్చిన రిజల్ట్ లో ఫెయిలైన విద్యార్థుల్లో కొందరు పదో తరగతిలో 10/10 జీపీఏ గ్రేడ్ వచ్చిన వారు కూడా వుండటం,ఈ పరీక్షల నిర్వహణ సమంజసం కాదనే విషయాన్ని తెలియజేస్తోంది. ఏప్రిల్ లో నిర్వహించాల్సిన పరీక్షలను ఆరు నెలలు ఆలశ్యంగా నిర్వహించడం ద్వారా కోవిడ్ వలన కాలేజీలు పనిచేయని విపత్కర పరిస్థితుల్లో పరీక్షలు పెట్టినా విద్యార్థులు రాయలేరనే విషయాన్ని ఎస్ ఎఫ్ ఐ మరియు విద్యార్థి, తల్లిదండ్రుల సంఘాలు చెప్పినా వినకపోవడం బోర్డు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ,ఇప్పటికైనా ఫెయిలైన విద్యార్థుల్లో ఆందోళనను, వత్తిడిని నివారించడానికి బోర్డు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది.ఫెయిలైన విద్యార్థులకు ఉచితంగా రివాల్యువేషన్ చేయాలనీ, ఇంటర్ బోర్డును ప్రక్షాళన చేసి బోర్డు కార్యదర్శిని తొలగించాలనీ, మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, విద్యార్థుల ఆత్మహత్యలను నిరోధించాలనీ, ఇంటర్ విద్యార్థుల మరణాలపై స్పందించని విద్యాశాఖ మంత్రి ని తొలగించాలనీ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుల సల్మా మట్టపల్లి, ఉమరాణీ, నవ్య ,గీత ,రాకేశ్, గోపీనాథ్, సాయి అరవింద్ ,చందు,మనోజ తదితరులు పాల్గొన్నారు.

## జైహో ను దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా నిర్మిస్తాం : విజయ శంకర స్వామి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :భారతదేశం ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని,అన్ని మతాలకు నిలయంగా ఏనాటి నుండో మనదేశం విలసిల్లింది అన్నారు జైహో జాతీయ అధ్యక్షుడు విజయ శంకర స్వామి.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ యుద్ధాల కారణంగా కంటే మతకల్లోలాలలో ఎక్కువ మంది మరణించారన్నారు.మతాల సారం మానవాళికి ఉపయోగపడేదే అని,మతోన్మాదం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అన్నారు.మతాల ఐక్యతకు జైహో ఆధ్వర్యంలో త్వరలో ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తున్నట్టు ఆయన తెలిపారు.జైహోను త్వరలోనే రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి లో విస్తరించ బోతున్నట్లు పేర్కొన్నారు. మానవాళికి అతిపెద్ద సమస్య మతోన్మాదమే అని,దేశంలో అన్ని మతాల మహానుభావులు సర్వమతసారం ఒక్కటేనని ఏనాడో చెప్పారన్నారు. మన పూర్వీకులు తెలిపినట్లు వసుదైక కుటుంబం మన భారతీయ సంస్కృతి అని,హిందూ ముస్లిం ఏక్ హై అన్న నినాదంతో త్వరలో ఉద్యమ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామీణ ప్రాంతంలో నెట్ సౌకర్యం లేక ఉత్తీర్ణత శాతం తగ్గింది: పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు వై.గీత



వికారాబాద్ బ్యూరో 20 డిసెంబర్ ప్రజాపాలన : గ్రామీణ ప్రాంతాలలో నెట్ సౌకర్యం లేక ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత శాతం తగ్గిందని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షురాలు వై.గీత ఆరోపించారు. సోమవారం అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వికారాబాదులో విద్యా సంస్థలను బందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిడిఎస్ యు ఎస్ఎఫ్ఐ ఎన్ఎస్ యుఐ సంఘాల ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలను బందు నిర్వహించి అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై గీత జి గోపాల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో ఆన్లైన్ పాఠాలు పైన సరైన అవగాహన లేకపోవడంతో విద్యార్థుల దగ్గర ఫోన్లు, నెట్ సౌకర్యం లేని కారణంగా పరీక్షల్లో అనుకున్న స్థాయిలో సమాధానాలు ఇవ్వలేదన్నారు. విద్యార్థులు కేవలం 49 శాతం పాస్ అయి 51 శాతం విద్యార్థులు ఫెయిల్ అయ్యారని పేర్కొన్నారు. ఇంటర్ ఫలితాలలో వచ్చిన అవకతవకల వల్ల చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించారు. ఉచితంగా రీ వ్యాల్యుయేషన్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని బందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది



## ఈ-శ్రమ్ కార్డు అవగాహన సదస్సులో ఎమ్మెల్యే డా.సంజయ్, జెడ్పి ఛైర్పర్సన్ దావా వసంత, మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి

జగిత్యాల, డిసెంబర్ 20 ( ప్రజాపాలన ప్రతినిధి): ఈ–శ్రమ్ (అసంఘటిత రంగ కార్మికుల గుర్తింపు కార్డు) ఆన్లైన్ నమోదు మరియు అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ–శ్రమ్ కార్డు యొక్క ఉపయోగముల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుసరి అనిల్, అల్లే గంగసాగర్, పిట్టా ధర్మరాజు, రురల్ మండల అధ్యక్షుడు బాల ముఖుందం, లేబర్ డిపార్ట్మెంట్ కమిషనర్ రమేష్ బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రభిలో వరిధాన్యం కోనుగోలుపై తెరాస నాయకులు ధర్నాలు రాస్తారోకోలు



సారంగాపూర్, డిసెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) సారంగాపూర్ మండల కేంద్రంలో తెరాన నాయకులు కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా వేనంగిలో వండించే వరిధాన్యాన్నిబీజేపీ కేంద్ర ప్రభుత్వం కోనమని అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తు మండల కేంద్రంలో నిరసన ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి తెరాస మండల అధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి తోడేటి శేఖర్ గౌడ్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జోగినపల్లి సుధాకర్ రావు వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ భూక్య లావణ్య సర్పంచులు ఢిల్లీ రామారావు పల్లపు వెంకటేష్ ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి నాయకులు ఎద్మల లక్ష్మారెడ్డి బెక్కెం శ్రీనివాస్ కొండ ప్రభాకర్ అరే ప్రేమనంద్ కాలగిరి గంగారెడ్డి గుర్రాల రవీందర్ రెడ్డి నిర్మల గోపాల్ కిషన్ నర్సింహారెడ్డి రాచమల్ల రాజేందర్ తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వాన్నీ నిరసిస్తూ గ్రామాల్లో ధర్నాలు



బీరుపూర్, డిసెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ రేకులపల్లి నర్సింహులపల్లి బీరుపూర్ తుంగూర్ మంగేల కండ్లపల్లీ తాళ్ళధర్మారం కమ్మునూర్ తదితర గ్రామాల్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెరాన నాయకులు ధర్నాలు రాస్తారోకోలు చేశారు. కేంద్ర ప్రభుత్వం వరిదాన్యం కొనుగోలు చేయాలని ర్యాలీలు చేసి రైతులు నిరసన వ్యక్తం చేస్తు ఎంపీలు బండి సంజయ్ అరవింద్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నారపాక రమేష్ ముప్పాల రాంచందర్ రావు ముక్క శంకర్ నల్ల మహిపాల్ రెడ్డి ఎలుగందుల లక్ష్మీఅశోక్ ఘర్షకుర్తి శిల్పరమేష్ రిక్కల ప్రభాకర్ పర్వతం రమేష్ బోడ సాగర్ చుంచు నరేందర్ బందెల రాజేశం సిపతి రమేష్ అజ్మీర ప్రభాకర్ ఏసుదాసు మ్యాడ మల్లేష్ పుదూరు సుధాకర్ శీలం రమేశ్ రమకిస్ట్ గంగాధర్ గాజర్ల రామచంద్రం పిప్పల గంగరాజం దోసారపు బుచ్చన్న ఎడ్ల సుషీన్ తెరాస నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా టీఆర్ఎస్ నాయకులు ధర్నా దిష్టిబొమ్మ దగ్ధం




మేడిపల్లి, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆదేశాల ప్రకారం రామంతాపూర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాక్ ఆధ్వర్యంలో సోమవారం నాడు రామంతాపూర్ ప్రధాన రహదారి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద టీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముస్తాక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ వ్యతిరేక నిర్ణయాల పై టీఆర్ఎస్ పార్టీ పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధినాయకుడు, సీఎం కేసీఆర్ పూర్తిగా రైతు పక్షపాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు తిప్పని సంపత్, బాలకుమార్, సాజన్, జేసీబీ రాజు, సూరం శంకర్, బొసాని పవన్, డి కుమార్, లడ్డు, శివ, సిద్ధిక్, స్వప్న, సబిత, ఆకాశ్, శ్రీకాంత్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఇరుగు పొరుగు

జి.ఆర్. నర్సయ్య మొత్తం తన స్థలానికి గోడ పెట్టుకోడానికి మున్సిపాలిటీలో దరఖాస్తు ఇచ్చాడు. అయితే మున్సిపాలిటీలో ఆ సంది గురించి ప్రతిపాదన అప్పటికే ఉన్నట్టుంది. అందుకని వారి స్థలంలో ప్రహరీగోడ పెట్టుకోడానికి అభ్యంతరం లేదనే పత్రంపై మా తాతతో, మామతో జి.ఆర్.నర్సయ్య సంతకం పెట్టించాడు. అమ్మ వ్యతిరేకించింది. ఇలా తొవ్వ వెళ్లాలె అని అమ్మ వాదించింది. ఇట్లా తొవ్వ పోతే మన జాగానే కదా పోయేది. తొవ్వపడితే అందరు నడుస్తారు. దొంగలు, దొరలు నడుస్తారు. మనకు బట్టలు నేయడానికి చేసే నూలు పడుగు సరిచేయడం కుదరది అంటూ కులవృత్తికి రోడ్డు రవాణా సౌకర్యం ఇబ్బందులు తెస్తుందని, ప్రైవసీగా ఉండడమే మంచిదని వాదించాడు తాత.

నిజానికి తాత మొదటి నుంచి అదే అభిప్రాయంతో వుండేవాడు. పెద్దరోడ్డు మీద స్థలం ఇస్తానన్నా దుమ్ము, ధూళి పడి నూలు సరిచేయరాదని, వాడు, వీడు రోడ్డు మీద పోతుంటారని చిన్న సందిలో స్థలం తీసుకున్నాడు. అదే అవగాహనతో జి.ఆర్.నర్సయ్య ప్రహరీ గోడ పెట్టుకోడానికి వేలు ముద్ర వేశాడు. అంతకు ముందు బుక్క లక్ష్మీనర్సయ్య వాళ్లు కూడా ఏ మాత్రం తొవ్వకు జాగా వదలకుండా ప్రహరీ గోడ పెట్టుకున్నారు. దాన్ని అమ్మ వ్యతిరేకించింది. మేము మీ ఇంటివైపు గేటుగానీ, దర్వాజాగానీ పెట్టం అని అన్నారు. ఈ చర్చల్లో వాళ్ళ అధికారాన్ని ప్రదర్శించారు.

అమ్మ బీడీ కార్మికురాలు కావడంతో ఆమె మాట చెల్లలేదు. తాత కూడా అమ్మనే దబాయించాడు. మా సొంత జాగాలోకెళ్లి తొవ్వకు జాగా ఎందుకు వదిలేస్తాం అని మొత్తం జాగా చుట్టూతా కస్తూరి వాళ్లు గోడ పెట్టేసుకున్నారు. తొవ్వకు జాగా వదిలేస్తే మాకు కలిసే జాగాకు పైసలు కట్టిస్తామని చెప్పినప్పటికీ జాగా వదిలేయలేదు. దాంతో దక్షిణం వైపు, పడమర వైపు రెండు తొవ్వలు ముందుకు సాగాల్సినవి, శాశ్వతంగా మూసుకుపోయాయి. అలా సుమారు పదెకరాల పొలాలు ఇళ్ల స్థలాలుగా మారిన తర్వాత కూడా తొవ్వ లేకుండా పొయ్యింది.

అలా మా ఇల్లు చివరకు ఒక డెడ్ఎండ్ ఇల్లుగా మారిపోయింది. అలా చిన్ననాటి జ్ఞాపకాల్లో ప్రభుత్వ ఉద్యోగం నా కన్నా ఇరవయ్యేళ్ళ ముందు చదువుకొని సంపాదించుకున్న వాళ్లు మా ఎదుగుదలకు సహకరించకపోగా ఆధిపత్యం ప్రదర్శించి ఆత్మ న్యూనతకు గురి చేసి నష్టం చేశారు. జి.ఆర్. నర్సయ్య సార్ అనేక మంచిపనులు చేశారనే విషయం తర్వాత తెలిసింది.

చేనేత ఉద్యమ పితామహా గుంటుక నర్సయ్య పంతులు షష్టిపూర్తి సందర్భంగా 1964లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సంపాదకత్వంలో ఊట్ల కొండయ్య కవి రాసిన గుంటక నర్సయ్య పంతులు జీవిత చరిత్రలో జగిత్యాలలో 1929లో నైజాం రాష్ట్ర చేనేత, పద్మశాలీల మహాసభలు జరిగాయని, 1949లో రెండవ సారి జరిగాయని వాటికి ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా జి.ఆర్.నర్సయ్య వున్నాడని రాయబడింది. అలాగే తెలంగాణ తొలితరం కథకుడైన గూడూరి సీతారాం సిరిసిల్లలో 8వ తరగతి చదువు తున్నప్పుడు స్కూలు మ్యాగజైన్ తీస్తూ దానికి గూడూరి సీతారాంను సంపాదకుడుగా పెట్టాడని రచనలను, జి.ఆర్. నర్సయ్య సార్ విద్యార్థులను ప్రోత్సహించాడని నలభయ్యేళ్ల తర్వాత తెలిసింది. జి.ఆర్.నర్సయ్య హెడ్మాస్టర్‌గా వున్నప్పుడే 'స్రవంతి' అనే స్కూలు మ్యాగజైన్‌లో నేను రాసిన పద్యాలు అచ్చయ్యాయి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# కేంద్ర ప్రభుత్వ తీరుపై టీఆర్ఎస్ నాయకుల ధర్నా



మధిర డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో వైఎస్ఆర్ సర్కిల్ కేంద్రం మాట, రాష్ట్రంలో ఒక మాట చెపుతూ రాష్ట్ర రైతాంగాన్ని బీజేపీ నేతలు గందరగోళం లోకి నెడుతున్నారుయాసంగి వడ్ల కొనుగోలు విషయంలో కేంద్రం స్పష్టత ఇవ్వాలి. రైతులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి మధిర లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మధిర పట్టణంలోని సర్కిల్ వద్ద పార్టీ మండల టౌన్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలసి జడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గారు పాల్గొన్నారు..కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేకపోతే రైతులు అందరూ కలసి మిమ్మల్ని ఇంటికి పంపించడం జరుగుతుందని స్పష్టం చేశారు అలానే బీజేపీ నేతలు, కేంద్ర మంత్రులు కేంద్రంలో ఒక మాట, రాష్ట్రంలో బీజేపీ నేతలు ఒక మాట చెపుతూ రాష్ట్ర రైతాంగాన్ని గందరగోళ పరిస్థితుల్లోకి నెడుతున్నారని పేర్కొన్నారు.. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర మంత్రులను కలసి యాసంగి లో పండే వడ్ల కొనుగోలు విషయంలో తేల్చి చెప్పాలని అడిగిన సరైన సమాధానం ఇవ్వకుండా మాటలు దాటేస్తున్నారని తెలిపారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్రంలో రైతాంగానికి పెద్దపీట వేసి వారికి వ్యవసాయ రంగంలో అన్ని రకాలుగా అండగా ఉంటుంటే రైతులను తెరాస సర్కారు కి దూరం చెయ్యాలి అనే అక్కసుతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పట్ల, రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అది సరైన విధానం కాదని తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి మార్చుకొని రాష్ట్రంలో యాసంగి లో పండే వడ్ల కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలోలింగాల కమల్ రాజు రావూశ్రీను కనుమూరు వెంకటేశ్వరవురు కోటేశ్వరరావు జయకర్ కోటేశ్వర్రావ రాఘవరావు మున్సిపల్ చైర్మన్ లత ఎంపీపీలత రంగా వేణు జగన్మోహన్ రావు పర్సా శ్రీనివాస్ పి ప్రసాద్ సొసైటీ అధ్యక్షులుప్రసాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావువార్డు కౌన్సిలర్ లు టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జయప్రదం చేశారు అదేవిధగా మండలంపరిధిలో గ్రామలో టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున గ్రామాల్లో నిరసన తెలుపుతూ సంఘీభావంగా జయప్రదం చేశారు

## ఉత్తమ సేవా అవార్డుసేవ యే మా మార్గంసేవయే మా లక్ష్యం: మదిర సేవాసమితి సభ్యులకు అభినందనలు



మధిర డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో మధిర సేవా సమితి సభ్యులు ఉత్తమ సేవా అవార్డు రావడం వల్ల పలువురు రాజకీయ నాయకులు వారి వైశ్య ప్రముఖులు అభినందనలు తెలిపారు ఉత్తమ సేవలకు గాను ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ 2021, హైదరాబాద్ వారు "మధిర సేవా సమితి" మరియు "శ్రీ ధ్యాన చక్ర హీలింగ్ పీఠం సంస్థలకు" అవార్డ్స్ ప్రదానం మహా నాట్యకళా మహోత్సవం, ఆర్ కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ – హైదరాబాద్ వారు ఉత్తమ సేవలుగాను 2021 శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, ఎన్టీఆర్ ఆడిటోరియం నందు వివిధ రంగాల ప్రముఖులచే అవార్డులు ప్రధానం చేసినారుఈ అవార్డ్స్ మధిర సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ రావు కోమటిడి శ్రీనివాసరావు, మరియు శ్రీ జ్ఞాన హీలింగ్ పీఠం వ్యవస్థాపకులు మహంకాళి రామకృష్ణ తిలక్ కు అవార్డ్స్ అందజేసినారు సేవా అవార్డు వచ్చిన సభ్యులు మా ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మాకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో మరో బాధ్యతపెరుగుతుందని వారు తెలిపారుఈ సేవ అవార్డు రావటం వల్ల మధిర ప్రజలకు వారికి చెందుతుందని తెలిపారు మధిర సేవాసమితి వారికిఅవార్డు రావడం వల్ల సేవా సమితి సభ్యులు అభినందనలు తెలిపిన రాజకీయ నాయకులు ప్రముఖులు ఆర్యవైశ్యులు ముందు ముందు రోజుల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని వారు తెలిపారుఈ కార్యక్రమంలో చారుగుండ్ల లక్ష్మీనరసింహమూర్తి, నాళ్ల సుబ్రహ్మణ్యం గార్లు పాల్గొన్నారు

## గౌరవ వేతనం పెంచాలని ముఖ్యమంత్రికి లక్ష పోస్ట్ కార్డులతో ధూపదీప నైవేద్య అర్చకుల విజ్ఞప్తి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్రంలోనే అతి తక్కువ గౌరవ వేతనంతో దీనాస్తితిలో జీవనం గడుపుతున్న ధూపదీప నైవేద్య అర్చకులకు వేతనం పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నట్లు రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చకుల సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అన్నారు.గత 2 సంవత్సరాల నుండి కరోనా ప్రభావం అర్చకుల పై తీవ్ర ప్రభావం చూపిందని, దారిద్రరేఖ కు అత్యంత దిగువ స్థాయిలో జీవిస్తున్న అర్చకులకు కనీస వేతనం పెంచి,ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని ముఖ్యమంత్రికి లక్ష పోస్ట్ కార్డులతో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చకుల సంఘం గౌరవ అధ్యక్షుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఉపాధ్యక్షులు ప్రసాద్ శర్మ,భార్గవ చార్యులు,హరికిషన్ శర్మ,అమరేశ్వర్ శర్మ పాల్గొన్నారు.

## రాష్ట్రం నుండి ధాన్యం సేకరించనందుకు నిరసనగా ఎర్రుపాలెంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



ఎర్రుపాలెం డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి ఎర్రుపాలెం మండల రింగ్ సెంటర్ నందు ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం మరియు రైతు చట్టాలు పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణ, ఎంపీపీ శ్రీమతి దేవరకొండ శిరీష, జెడ్ పి టి సి శీలం కవిత, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సాంబశివరావు, సర్పంచులు మొగిలి అప్పారావు గారు శివాజీ, భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ కోటేశ్వర రావు, ఎంపీటీసీ కిషోర్, మీనవోలు సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎర్రుపాలెం టౌన్ ప్రెసిడెంట్ చిన్న%శీ% రాము, బీసీ సెల్ మరియు ఎస్సీ సెల్ మరియు మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగేశ్వరావు, భాస్కర్ రావు, బాజీ, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సాంబశివరావు, తిరుపతి రావు, నారాయణ, నంద్రు రవి, దేవరకొండ రవి, చిరంజీవి మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## "రేవతి"... వజ్రాల హారతి..!



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :''మగువ అందానికి మరింత సౌందర్యం వజ్రాల తోనే సరి'' అని విరించి హాస్పిటల్స్ చైర్ పర్సన్ శ్రీమతి కొంపెల్ల మాధవిలత గారు అన్నారు. నాణ్యమైన వజ్రాలు సరసమైన ధరలకే సొంతం చేసుకునేందుకు "రేవతి" ని సంప్రదిస్తే చాలు అని అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని కోకపేటలో గల %ాశీతీయఱు ×ఱఖఱు ఎఅశ్రీశ్రీఱం% లో "రేవతి జెమ్స్ అండ్ జ్యువెలరీ"ని మాధవిలత గారు ప్రారంభించారు. వజ్రాల హారం ధరించాలంటే వృధాగా కోట్ల రూపాయలు గుమ్మరించాల్సిన అవసరం లేదని, మార్కెట్లోని ధరలు తెలుసుకొని అందరికీ అందుబాటులో ఉండే సరసమైన ధరలకు వజ్రాల హారాలను కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. అందమైన డిజైన్లు.. ఆకట్టుకునే నగలు.. అద్భుతమైన హారాలతో "రేవతి" దగ్గర డిజైన్స్ ఉన్నాయని పేర్కొన్నారు. మార్కెట్లోని బంగారు, వజ్రాల ధరలను పోల్చుకుని కొనుగోలు చేయాలని సూచించారు. అంతకుముందు ఎంపిక చేసిన ప్రముఖులు.. మహిళల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి వజ్రాల హారాలను ప్రదర్శించారు. "రేవతి జెమ్స్ అండ్ జ్యువెలరీ" ఓనర్ రేవతి రెడ్డి ముప్పాని మాట్లాడుతూ.. షోరూంలలో కంటే తమ వద్ద తక్కువ ధరకే నాణ్యమైన నగలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆర్డర్ ప్రకారం కావలసిన డిజైన్ అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. కస్టమర్ల విశ్వాసంతో మరింత ముందుకు వెళ్తామని రేవతి రెడ్డి ముప్పాని గారు స్పష్టం చేశారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి శ్రీ యాదిరెడ్డి, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కో కన్వీనర్ శివరాం, మన్నాన్ పల్లి మాణిక్యరావు, ప్రముఖ చిత్రనిర్మాత పందెం సత్య దీప్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధ్యక్షులు గోరంట్ల రమేష్, సిటీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి తదితరులు ఈవెంట్ కు హాజరయ్యారు. మరిన్ని వివరాలకు 9536789999 సంప్రదించవచ్చు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీభట్టి విక్రమార్క్ చొరవతో సీఎం సహాయ నిధి చెక్కు మంజూరు



మధిరడిసెంబర్ 20 ప్రజా పాలనప్రతినిధి మండల కాంగ్రెస్ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ వారి ద్వారా మధిర మండలంలోని రొంపిమల్ల గ్రామం లోని శేషమ్మ అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ. మధిర శ్యాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్కలి ద్వారా దరఖాస్తు చేసుకోగా మల్లుభట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం సహాయ నిధి నుండి చెక్కు మంజూరు అయినది. కాగా అట్టి చెక్కు ను ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిశోర్‌లి చేతుల మీదుగా అందించటం జరిగింది,లబ్దిదారులకు వివరాలు శేషమ్మ..రొంపిమల్ల. 30,000వారికిఅందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్యా కాంగ్రెస్ నాయకులు వెంకట కృష్ణ,జాకీర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## రావినూతల పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన: ఎస్ ఎస్ ఎ, సి ఎం ఓ రాజశేఖర్



బోనకల్ డిసెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల జడ్.పి.హెచ్.ఎస్, ఎం పీ పీ ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనంను ఎస్ ఎస్ ఏ సి ఎం ఒ రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి ఇందిరా జ్యోతి, ఎంపీపీ ఎస్ పాఠశాల హెచ్ ఎం వెంకటేశ్వరరావు పరిశీలించడం జరిగింది. అనంతరం ఎస్ ఎస్ ఎ సి ఎం ఒ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతగా ఉండే సరైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బంది కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షా కొండ గ్రామంలో ఘనంగా మల్లన్న స్వామి జాతర మహోత్సవం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇబ్రహీంపట్నం మండలం వర్షా కొండ గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మల్లన్న స్వామికి బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి జాతర మహోత్సవ సందర్భంగ యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు. గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం. ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు పోనుకంటి చిన్న వెంకటి. వ్యవసాయ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న. కంఠం రమేష్ .నేమూరి సత్యనారాయణ. జెడి సుమన్. టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తోకల శేఖర్. మల్లన్న స్వామి భక్తులు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల కు ఆరోగ్య లక్ష్మీ యాప్ తో కూడినఫోన్ లను అందించిన ఎమ్మెల్యే డా.సంజయ్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, డిసెంబర్,20 (ప్రజాపాలన ప్రతినిధి ): పట్టణంలోని ఐఎమ్ఎ హాల్లో జగిత్యాల నియోజకవర్గనికి చెందిన 326 మంది అంగన్వాడి టీచర్ల కు ఆరోగ్య లక్ష్మీ యాప్ తో కూడిన మొబైల్ ఫోన్ లను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మరియు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ అందించినారు.



## బన్నీ నటన నిజంగా అద్భుతం.. స్ఫూర్తిదాయకం..!


samantharuthprabhuoffl This is an @alluarjunonline appreciation post !! A performance that just keeps you hooked .. every second was 🔥🔥 I am always always inspired when an actor is just so good that it is impossible to look away .. @alluarjunonline was that for me in #Pushpa .. from the accent to the one side drooping shoulder and that god

అల్లు అర్జున్ – డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కిన హ్యాట్రిక్ మూవీ "పుష్ప: ది రైజ్". భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా టాక్ తో సంబంధం లేకుండా వసూళ్ళు రాబడుతోంది. దీనికి ముఖ్య కారణం హీరో బన్నీ అద్భుతమైన నటన అని ఎవరూ కాదనలేని విషయం.'పుష్ప' పార్ట్–1 సినిమా మొత్తాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని మోసాడు అల్లు అర్జున్. ఎర్రచందనం స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో పుష్పరాజ్ అనే స్మగ్లర్ గా డీ గ్లామర్ లుక్ లో అదరగొట్టాడు. ఇప్పుడు బన్నీ పెర్ఫార్మన్స్ పై అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ప్రశంసల జల్లు కురుస్తోంది.అభిమానులతో పాటు సినీ ప్రముఖులు కూడా స్టార్ హీరో నటనకు ఫిదా అవుతున్నారు. తాజాగా స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు కూడా 'పుష్ప: ది రైజ్' లో అల్లు అర్జున్ నటన అద్భుతం అంటూ కొనియాడింది. ఈ సినిమాలో అతని అసాధారణమైన నటన నుంచి స్ఫూర్తి పొందుతానని పేర్కొంది.సమంత ఇన్స్టాగ్రామ్ లో 'పుష్ప' సినిమా గురించి పేర్కొంటూ.. "ఇది అల్లు అర్జున్ పై ప్రశంసల పోస్ట్. ఈ సినిమాలో అతను ప్రతి సెకను మిమ్మల్ని కట్టిపడేసే ప్రదర్శన చేశాడు. ఒక నటుడు అసాధారణమైన ప్రదర్శనతో గొప్ప నటన కనబరిస్తే.. దాన్నుంచి నేను ఎప్పుడూ స్ఫూర్తిని పొందుతాను. 'పుష్ప' లో బన్నీ ఒక భుజం పైకి లేపి ఉంచడం – ఆ యాస మరియు స్వాగ్ కూడా అలాంటివే. ఇది ఖచ్చితంగా అద్భుతమైనది.. నిజంగా స్ఫూర్తిదాయకం" అని పోస్ట్ చేసారు.ఇకపోతే "పుష్ప: ది రైజ్" సినిమాలో సమంత ఓ స్పెషల్ సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. 'ఊ అంటావా.. ఊఊ అంటావా' అనే ఈ పాటలో సామ్ రెచ్చిపోయి నటించింది. సోషల్ మీడియాని ఊపేసిన ఈ సాంగ్.. ఇప్పుడు థియేటర్లలో మాస్ ఆడియన్స్ తో స్టెప్పులు వేయిస్తోంది. అయితే సమంత ఈ ప్రత్యేక గీతంలో నర్తించడానికి అంగీకరించలేదని దర్శకుడు సుకుమార్ తెలిపారు. స్పెషల్ సాంగ్ తనకు సరైనది కాదని సమంత ఆఫర్ రిజెక్ట్ చేసిందని.. మిగతా స్టార్ హీరోయిన్లు స్పెషల్ సాంగ్స్ చేస్తున్నారంటూ ఉదాహరణలుగా చెప్పించి ఒప్పించానని సుకుమార్ చెప్పారు. 'రంగస్థలం' సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ ప్రస్తావన తీసుకొచ్చినా కూడా సమంత నో చెప్పిందని.. ఆ తర్వాత తన మాటపై నమ్మకంతో ఓకే చెప్పి ఈ సాంగ్ చేసిందని సుకుమార్ తెలిపారు.

## బాలయ్య కెరీర్ లోనే హైయెస్ట్ కలెక్షన్స్ ఇవి !




అఖండతో బాక్సాఫీస్ పై బాలయ్య దండయాత్ర చేశాడు. బాలయ్య 'అఖండ' చిత్రానికి బాక్సాఫీస్ వద్ద తిరుగులేకుండా పోయింది. విడుదలై '18' రోజులు పూర్తి అవుతున్నప్పటికీ ఇప్పటికి అఖండ ఇంకా కొన్ని చోట్ల డీసెంట్ కలెక్షన్లను రాబడుతుంది. కాగా మొత్తం 18 రోజులు గానూ వరల్డ్ వైడ్ గా అఖండకు వచ్చిన కలెక్షన్స్ మొత్తం 76 కోట్లు. బాలయ్య కెరీర్ లోనే హైయెస్ట్ కలెక్షన్స్ ఇవి. పక్కా మాస్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ సినిమా అటు యూఎస్ లో సైతం భారీ వసూళ్లను సాధించింది. మొత్తమ్మీద తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన మరియు భారీ కలెక్షన్స్ రావడం విశేషం. 'అఖండ' సినిమానికి రూ. 53. 25 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగింది. కాబట్టి ఓవరాల్ గా చూసుకుంటే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రానికి భారీ లాభాలు వచ్చినట్లే. 'ద్వారకా క్రియేషన్స్' మిర్యాల రవిందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు.

## ఈ కాంబినేషన్ ఆ పైవాడు సెట్ చేసిందే: ఎన్టీఆర్



రాజమౌళి అంటే సక్సెస్ కి మారుపేరు .. పట్టుదలకు ప్రతీక. తన తాజా చిత్రం ఇంతకుముందు సినిమాల మాదిరిగానే హిట్ అయితే చాలు అనుకునే రకం కాదు ఆయన. అలాగే పెట్టిన డబ్బులు వస్తే చాలు అనుకునే రాజీపడే మనస్తత్వం కూడా ఆయనకి లేదు. సినిమాకి .. సినిమాకి ఎదగాలి. ప్రతి విషయంలోనూ .. ప్రతి అంశంలోను ఆ సినిమా ఇంతకుముందు తాను చేసిన సినిమాల కంటే బాగుండాలి. గత చిత్రాలకంటే అది ఒక రూపాయి ఎక్కువే వసూలు చేయాలి అనే ఒక కసితోనే ఆయన కసరత్తు జరుగుతుంది.పని అందరూ చేస్తారు .. తపస్సు కొందరే చేస్తారు . తపస్సు చేసినవారికి మాత్రమే వరాలను పొందే అర్హత ఉంటుంది .. అలాంటి అర్హతను పొందడానికి అనుక్షణం ఆరాటపడే దర్శకుడిగా రాజమౌళి కనిపిస్తారు. దేశం గర్వించదగిన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రాజమౌళి కెరియర్ ఎన్టీఆర్ సినిమా 'స్టూడెంట్ నెంబర్ 1'తోనే మొదలైంది. ఆ తరువాత ఈ ఇద్దరి కాంబినేషన్లో 'సింహాద్రి' .. 'యమదొంగ' వంటి బ్లాక్ బస్టర్ హిట్లు వచ్చాయి. అందువలన ఈ ఇద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఇక 'మగధీర' సినిమాతో చరణ్ కెరియర్ ను నిలబెట్టిన ఘనత కూడా రాజమౌళి ఖాతాలోనే కనిపిస్తుంది. అప్పటి నుంచి వాళ్లిద్దరి మధ్య స్నేహ భావం ఉంది. అందువల్లనే ఈ ఇద్దరి హీరోలతో రాజమౌళి 'ఆర్ ఆర్ ఆర్' సినిమాను చేయగలిగాడు. లేదంటే ఈ కాంబినేషన్ ను కలపడం అంత తేలికగా జరిగే పని కాదు. ఎన్టీఆర్ .. చరణ్ ఇద్దరూ కూడా ఈ సినిమా కథ వినేసి ఓకే చెప్పేశారని అనుకోలేం. రాజమౌళి పట్ల వాళ్లకి గల నమ్మకం కారణంగానే ఒప్పుకుని ఉంటారనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. ఒక కథానాయకుడితో ఒక కథను సెట్ చేసుకోవడం చాలా తేలికనే. కానీ ఇద్దరు సమానమైన స్టార్ లను తీసుకుని వాళ్ల అభిమానులకు సంతృప్తిని కలిగించేలా ఆ పాత్రలను డిజైన్ చేయడం చాలా కష్టమైన విషయం. ఈ విషయంపైనే రాజమౌళి ఎంతో కసరత్తు చేసి ఉండాలి.ఇక ఇప్పుడు ఈ సినిమా విడుదల తేదీ దగ్గరికి వచ్చేస్తోంది. జనవరి 7వ తేదీన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను పలకరించనుంది. ఈ నేపథ్యంలో నిన్న ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ముంబైలో జరిగింది. ఈ స్టేజ్ పై ఎన్టీఆర్ మాట్లాడుతూ .. "రామ్ చరణ్ అభిమానులందరికీ స్వాగతం. చరణ్ వైపు చూపుతూ .. "బహుశా మా కలయిక ఆ దేవుడు నిర్ణయించినదేనేమో.రామ్ అంటే తారక్ .. చరణ్ అంటే రామ్ చరణ్. అందుకే నేను .. రామ్ చరణ్ అభిమానులకు అని సంభోదించాను" అన్నాడు. రామ్ చరణ్ పేరులోనే తన పేరు కూడా కలిసి ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తూ తమ మనసులు కూడా అలాగే కలిసిపోయాయనే విషయాన్ని సూచిస్తూ తమ మధ్య గల స్నేహభావాన్ని చాటుకున్నాడు. ఇద్దరు స్టార్ హీరోలను తెరపై మాత్రమే కాదు .. నిజ జీవితంలోను ప్రాణస్నేహితులుగా మార్చిన క్రెడిట్ కూడా రాజమౌళికే దక్కుతుంది.

## క్రేజీ హీరోయిన్ ని డైరెక్ట్ చేస్తున్న రాహుల్ రవీంద్రన్

హీరోయిన్ .. ఓ యంగ్ హీరో కాంబినేషన్ తాజాగా సెట్టయింది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఏంటంటే ఈ చిత్రానికి యంగ్ హీరోనే డైరెక్టర్. ఆ క్రేజీ హీరోయిన్.. యంగ్ డైరెక్టర్ మరెవరో కాదు రష్మిక మందన్న రాహుల్ రవీంద్రన్. అందాల రాక్షసితో హీరోగా ఎంట్రీ ఇచ్చిన రాహుల్ రవీంద్రన్ చిలసౌ చిత్రంతో దర్శకుడిగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. మన్మథుడు –2 తేడా కొట్టడంతో గత కొంత కాలంగా డైరెక్షన్ కి గ్యాప్ ఇచ్చిన నటుడిగా కొనసాగుతున్నారు.తాజాగా మళ్లీ మెగా ఫోన్ పట్టేందుకు రెడీ అయిపోయారు. ఈ చిత్రంలో క్రేజీ హీరోయిన్ నేషనల్ క్రష్ గా పేరుఉ తెచ్చుకున్న కన్నడ సోయగం రష్మిక మందన్న హీరోయిన్ గా నటించనుంది.హీరోయిన్ సెంట్రిక్ ఫిల్మ్ గా రూపొందనున్న ఈ చిత్రం కోసం రష్మిక పాత్రని మలిచిన తీరు ఆమెకు ఎంతగానో నచ్చేసిందట. హీరోయిన్ ఓరియెంటెడ్ ఫిల్మ్ అయినా పాత్ర నటనకు భారీ స్కోప్ వుండటంతో రష్మిక వెంటనే రాహుల్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.సరికొత్త నేపథ్యంలో రూపొందనున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నట్టుగా తెలిసింది. నిర్మాణ సంస్థ కీలక నటీనటులు టెక్నీషియన్స్ వంటి వివరాలతో పాటు ఈ మూవీకి సంబంధించిన కీలక ప్రకటన త్వరలోనే బయటికి రానున్నట్టుగా తెలిసింది.రష్మిక మందన్న తాజాగా విడుదలైన పుష్ప : ది రైజ్ చిత్రంలో శ్రీవల్లిగా డీగ్లామర్ పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఈ నెల 17న ప్రపంచ వ్యాప్తంగా ఐదు బాషల్లో విడుదలైన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తే బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది.ఇప్పటికే వంద కోట్ల మైలు రాయిని దాటిన ఈ చిత్రం రానున్న రోజుల్లో మరిన్ని కార్డుల్ని తిరగరాయడం కాయంగా చెబుతున్నారు. పుష్పరాజ్ పాత్రలో బన్నీ నటన తను పలికించిన హావ భావాలు మేనరిజమ్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్నాయని అంతే కాకుండా డీ గ్లామర్ పాత్రలో శ్రీవల్లిగా



రష్మిక అభినయం కూడా అందరికి బాగా నచ్చిందని ఈ సినిమాతో ఆమె కెరీర్ మరో మెట్టు ఎక్కడం కాయం అని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. అన్నట్టు ఇదే ఏడాది రష్మిక బాలీవుడ్ లో పాగా వేయబోతున్న విషయం తెలిసిందే. రెండు క్రేజీ బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో మిస్టర్ మజ్ను. బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ తో కలిసి గుడ్బై చిత్రాల్లో నటిస్తోంది. చిత్రీరణ దశలో వున్న ఈ రెండు చిత్రాలలో సిద్ధార్థ్ మల్హోత్రాతో చేస్తున్నమిస్టర్ మజ్ను చిత్రీకరణ పూర్తి చేసుకుని రిలీజ్ కి రెడీ అయిపోతోంది. అమితాబ్ బచ్చన్ తో కలిసి చేస్తున్న గుడ్బై షూటింగ్ దశలో వుంది. ఇందులో సంచలన నటి నీనా గుప్తా కీలక పాత్రలో నటిస్తున్నారు.

## గోదావరి సైడ్ మాస్ కుర్రాళ్ల రచ్చ మామూలుగా లేదే!




మొదటి నుంచి కూడా శ్రీవిష్ణు విభిన్నమైన కథలను .. పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. యువ హీరోల్లో తనదైన ప్రత్యేకతను చాటుతున్నాడు. ఇటీవల ఆయన నుంచి వచ్చిన 'రాజ రాజ చోర' సినిమా హిట్ అయింది. నటుడిగా శ్రీవిష్ణును ఈ సినిమా మరో మెట్టు ఎక్కించింది.ఆ తరువాత సినిమాగా ఆయన నుంచి ఈ నెల 31వ తేదీన రావడానికి 'అర్జున ఫల్గుణ' రెడీ అవుతోంది. గ్రామీణ నేపథ్యంలో .. స్నేహం గొప్పతనాన్ని చాటే ఈ సినిమాను నిరంజన్ రెడ్డి నిర్మించాడు. ఈ సినిమాతో దర్శకుడిగా తేజ మార్ని పరిచయమవుతున్నాడు.తాజాగా ఈ సినిమాకి సంబంధించిన నేపథ్యాన్ని శ్రీవిష్ణుతో చెప్పిస్తూ .. 'మేకింగ్ డైరీస్' పేరుతో ఒక వీడియోను వదిలారు. ప్రమోషన్స్ లో ఇది ఒక కొత్త ప్రయత్నమని చెప్పుకోవాలి. ఈ కథ ఏ లైన్ ను పట్టుకుని నడుస్తుందనేది శ్రీవిష్ణు చెబుతుంటే అందుకు సంబంధించిన మేకింగ్ షాట్స్ ను చూపించడం ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తోంది.శ్రీవిష్ణు చెప్పిన వాయిస్ ఎలా ఉందనే విషయానికి వెళితే .. "ఇది ఫ్రెండ్షిప్ మీద నడిచే స్టోరీ .. మన అమ్మమ్మగారి ఊళ్లో గానీ .. నాయనమ్మగారి ఊళ్లో గాని వచ్చే కేరక్టర్స్ ను గుర్తుచేసే సినిమా ఇది .. అలాంటి రోజులన్నీ గుర్తొస్తాయి.కథను తయారు చేయడానికి ఎక్కువ కష్టపడలేదు .. ఎందుకంటే నిజంగా ఇది జరిగిన కథనే. యధాతథంగా చూపించడానికి ట్రై చేశామే గానీ .. కథను ఒక ఇంచు కూడా మార్చలేదు. జన్యూన్ స్టోరీ .ఒరిజినల్ స్టోరీ .. అక్కడ రియల్ గా జరిగిన స్టోరీ. దానిని స్క్రీన్ పైకి ట్రాన్స్ఫర్ చేశామంతే" అంటూ చెప్పుకొచ్చాడు. ఈ సినిమాలో కథానాయిక పాత్రను పోషించిన అమృత అయ్యర్ తో పాటు ఇతర నటీనటులు మాట్లాడుతూ .. "గోదావరి సైడ్ ఫ్రెండ్షిప్ ఎలా ఉంటుంది? వాడు మన ఇంటికి వస్తే మన అమ్మ వాడిని ఎలా చూస్తుందో వాడి ఇంటికి మనం వెళ్లినప్పుడు కూడా వాళ్లమ్మ మనని అలాగే చూస్తుంది.ఈ సినిమాలో ప్రతి పాత్ర కూడా అదే ఫీలింగ్ తో నడుస్తుంది .. మీరు అదే ఫీలింగ్ తో చూస్తారు. ఇది ఒక బ్యూటిఫుల్ ఎంటర్టైనర్. ఇందులో కావలసిన కామెడీ .. యాక్షన్ .. ఎమోషన్స్ ఉంటాయి. ఒక ఐదుగురు ఫ్రెండ్స్ లో ఒక ఫ్రెండ్ కి కష్టం వస్తే మిగతావాళ్లు ఎంతదూరమైనా వెళ్లడానికి సిద్ధపడతారు. అలా ఒక స్నేహితుడిని కాపాడటం కోసం వాళ్లు ఏం చేశారు? ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారు? ఎలా ఆ స్నేహతుడిని రక్షించారు? అనేదే కథ. ఈ విషయాలన్నిటికీ ఎలా ఆవిష్కరించడం జరిగిందనేది మీరు బిగ్ స్క్రీన్ పై చూడండి" అని చెప్పుకొచ్చారు.




## క్యాన్సర్ తో పోరాడుతున్న ప్రభాస్ హీరోయిన్ !

హీరోయిన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, ఐటమ్ గర్ల్ గా పలు చిత్రాల్లో నటించి అలరించిన 'హంస నందిని'కి క్యాన్సర్ సోకింది. తాను రొమ్ము క్యాన్సర్ గ్రేడ్–3తో బాధపడుతున్నట్లు స్వయంగా ఆమెనే సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం ఆమె కీమో థెరపీ చికిత్స కూడా తీసుకుంటున్నట్లు తన మెసేజ్ లో స్పష్టం చేశారు. తాజాగా ఈ ఎమోషనల్ పోస్ట్ ని షేర్ చేస్తూ.. క్యాన్సర్ తో పోరాడుతున్నానని, కీమోథెరపీ కారణంగా జుట్టు మొత్తం కోల్పోయానని కూడా ఆమె చెప్పడం నెటిజన్లను కదిలించింది.అలాగే ఆమె షేర్ చేసిన ఫొటోలో పూర్తి గుండుతో కనిపించింది. అసలు ఈ



క్యాన్సర్ గురించి ఎప్పుడు బయట పడింది అంటే.. నాలుగు నెలల క్రితం తన బ్రెస్ట్ లో లంప్ ఉన్నట్లుగా హంసానందిని గుర్తించింది. వెంటనే వెళ్లి డాక్టర్స్ ని సంప్రదించింది. పలు టెస్ట్ లు చేయించుకున్న తర్వాత ఆమెకు బ్రెస్ట్ క్యాన్సర్ అని తేలింది. ఇక కొన్నేళ్లక్రితం తన తల్లి కూడా క్యాన్సర్ తో చనిపోయిందని.. అప్పటి రోజులను గుర్తుచేసుకుంటూ హంసానందిని ఎమోషనల్ అయింది. ఆమె త్వరగా క్యాన్సర్ నుంచి బయట పడాలని కోరుకుందాం

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989